TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 219 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, జులై 10, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-






**టారిఫ్ తగ్గించేలా చర్యలు తీసుకుంటాం**

**సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాం**

**విద్యుత్ రంగాన్ని దెబ్బతీసిన గత ప్రభుత్వం**

**శ్వేతపత్రం విడుదలలో సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జూలై9(పీపుల్స్ మోటివేషన్):**

నాణ్యమైన విద్యుత్ ఇవ్వడంతో పాటు, కోతలు లేకుండా, భారం పడకుండా విద్యుత్ సరపరా చేయడం ప్రభుత్వం ముందున్న సవాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం ప్రయత్నిస్తున్నామని అన్నారు. ధ్వంసమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెడితేనే ఇది సాధ్యమని అనినారు. భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ▶ (మిగతా 2వ పేజీలో..)



## ప్రజలకు మేలు చేసేలా..

# విద్యుత్ సంస్కరణలు

## అక్రమ సొమ్ముతో వ్యవస్థలపై పెత్తనం

**500,200 నోట్లను కూడా రద్దు చేయాల్సిందే**

**బ్యాంకర్ల సమావేశంలో చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు**

**అమరావతి,జూలై9(పీపుల్స్ మోటివేషన్):**

కొందరు గత ఐదేళ్లలో కొట్టేసిన సొమ్ముతో వ్యవస్థను కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. వీరి అవినీతిని అరికట్టాలంటే రూ.500, రూ.200 నోట్లు రద్దు చేసి డిజిటల్ కరెన్సీ తీసుకురావాలని చంద్రబాబు కోరారు. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశం అయ్యాయి. దేశం నుంచి నల్లధనాన్ని ఏరివేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెద్ద నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. మోదీ ప్రభుత్వం 2016లో రూ. 500, 1000 నోట్లను ఉపసంహరించుకుంది. దాంతో ఏర్పడ్డ కరెన్సీ కొరతను తీర్చడానికి రూ.2000 నోట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆ తర్వాత వాటినీ కూడా రద్దు చేసింది. కాగా.. నోట్ల రద్దు గురించి తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.. ఈ సమావేశంలోనే 2024-25 సంవత్సరానికి గానూ రూ.5.4లక్షల కోట్లతో రుణ ప్రణాళికను ఎస్-ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ.1.65లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణప్రణాళికను రూపొందించారు. వ్యవసాయ రంగానికి రూ. 2.64లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

ఆటంకాలు ఉంటే తొలగించి సహకరిస్తాం

ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...

హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి

ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై9(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆయన నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ▶ (మిగతా 2వ పేజీలో..)

## 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి

ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు

2





## సొంత జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

వివిధ అభివృద్ధి పనుకుల పలు శంకుస్థాపనలు

కలెక్టరేట్‌లో మొక్కనాటిన సిఎం

2



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

**ఆటంకాలు ఉంటే తొలగించి సహకరిస్తాం**

**ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించండి...**

**హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను ప్రారంభించాలి**

**ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



▶ (మొదటి పేజీ తరువాయి)

ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్.హెచ్.ఏ.ఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బందులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్.హెచ్.ఏ.ఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధానించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శిగా మధు గౌడ్ ఎన్నిక

**పెబ్బేరు ప్రెస్ క్లబ్ నుంచి ఘన సన్మానం**



**పెబ్బేరు, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయూ)రాష్ట్ర కార్యదర్శిగా గుండ్రతి మధు గౌడ్ ఎన్నికైన సందర్భంగామంగళవారం, వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం,పెబ్బేరు ప్రెస్ క్లబ్ తరుపున మధు గౌడ్ ను ఘనంగా సన్మానించిన ప్రెస్ మిత్రులు, అనంతరం అధ్యక్షులు బాలు మాట్లాడుతూ మధు గౌడ్, ఎన్నో విధాలుగా కష్టాలకు ఓర్చి, జర్నలిస్టులందరికీ ఆర్థికంగానూ మనో ధైర్యం ఇస్తూ, నేనున్నానంటూ సపోర్టు చేస్తూ, సంఘాలకు, రాజకీయాలకతీతంగా తన ఫీల్డ్ కు న్యాయం చేస్తూ అందరినీ కలుపు పోయే గుణతత్వం ఉన్న మధుగౌడ్, చిన్న పెద్ద ఈర్ష ద్వేషాలు లేకుండా అందర్నీ కలుపుకో పోయే గుణం ఉన్నందున ఈరోజ వనపర్తి జిల్లా,జర్నలిస్టులను రాష్ట్ర స్థాయిలో ఉంచినందుకు మనందరికీ చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ప్రెస్ క్లబ్బు అధ్యక్షులు,ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు,ప్రెస్ సభ్యులు, జి బాలవర్ధన్ ఎస్ కిరణ్ కుమార్ గౌడ్, పరశు రాములు, జి రమేష్, అతిక్, రాజేంద్రప్రసాద్ శెట్టి, భాస్కర్, రామకృష్ణ, కుమార్, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేసేలా విద్యుత్ సంస్కరణలు

▶ (మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. టారిఫ్ నియంత్రణపై దృష్టి సారిస్తామని, విద్యుత్‌రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకుంటామన్నారు. సౌరవిద్యుత్‌కు అధిక ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని కూడా చెప్పారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్‌తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596 కోట్లు అప్పులు చేశారని అన్నారు. ట్రూఅప్, ఇంధన సర్‌ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని రకరకాలుగా గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గృహ వినియోదారులపై 45శాతం ఛార్జీలు పెంచారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదలపై వందశాతం ఛార్జీలు పెంచారు. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూ అప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రూ.5,607 కోట్ల మేర వసూలు చేశారు. రూ.వేల కోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై పెనుభారం వేశారు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగింది. కొన్ని సార్లు ఉత్పత్తి నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రజలపై భారం మోపాయి. కోర్టు ఆదేశంతో నిర్వహణ ఛార్జీలు రూ.9వేల కోట్లు చెల్లించారు. పవన విద్యుత్‌లో చేసుకున్న 21 ఒప్పందాలు రద్దు చేశారు. అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్లు నష్ట పోయింది. విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. సాధ్యమైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. భవిష్యత్తులో ఈవీ వాహనాలు మరింత పెరుగుతాయి. ఈవీ వాహనాల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాల్సి ఉందన్నారు. థర్మల్ విద్యుత్‌ను గ్రీన్ హైడ్రోజన్‌గా మార్చేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ వస్తే మనకు అదనంగా పన్నులు వస్తాయి. రూఫ్ టాప్ సౌరశక్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలపై కమిటీ నిర్ణయిస్తుంది. విద్యుత్ సరఫరాలో నష్టాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యుత్ రంగం బలోపేతానికి సాంకేతిక సాయం తీసుకుంటాం. జగన్ అహంకారం వల్ల ఒక్క పోలవరం ప్రాజెక్టులోనే 4,773 కోట్ల మేర ప్రభుత్వంపై అదనపు భారం పడింది. సెకి నుంచి కొనుగోలు చేయాల్సిన 7వేల మెగావాట్ల వల్ల ఒక్క ట్రాన్స్మిషన్ కోసమే రూ.3,850 కోట్ల నుంచి 4,350 కోట్ల వరకు అదనంగా చెల్లింపులు చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వం చేతగాని తనం వల్ల ఊహించని కోణాల్లో విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయి. ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ బాండ్లలో.. ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కోలు పెట్టుబడులు పెట్టాయంటే జగన్ ప్రభుత్వం ఎలాంటి దుష్ట ఆలోచనలు చేసిందో అర్థం అవుతోందని చంద్రబాబు వివరించారు.

# 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి



**ఎయిర్‌పోర్టు పనులను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు**

**అమరావతి,జూలై9(పీపుల్స్ మోటివేషన్):**

భోగాపురం విమానాశ్రయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఎయిర్ పోర్టు ప్రాంతాన్ని మంత్రి పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్రం నుంచి ఎలాంటి అనుమతులు కావాలన్నా వెంటనే వచ్చేలా చేస్తామన్నారు. ఉత్తరాంధ్రకు విమానాశ్రయ అనుసంధానం చాలా అవసరమన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామన్నారు. దేశంలోనే నెంబర్‌వన్ విమానాశ్రయంగా భోగాపురం ఉండాలని కోరామన్నారు. విమానాశ్రయం ప్రణాళికలోనే 2,700 ఎకరాలు ఉంది. 500 ఎకరాలు తగ్గించేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది. విమానాశ్రయం పనులను గత ప్రభుత్వం ఆలస్యం చేసింది. డిసెంబరు నాటికి టెర్మినల్ భవనం పూర్తి చేస్తాం. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు పూర్తవుతాయి. చిన్న చిన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తాం. విమానాశ్రయం పూర్తయితే సుమారు 6లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలవారు కూడా ఇక్కడికే వస్తారు విశాఖ విమానాశ్రయం నుంచి ఏటా 28 లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారు. అంతర్జాతీయ టెర్మినల్, రన్‌వే, ఎంఆర్‌వో నిర్మిస్తున్నాం. విమానాశ్రయాన్ని అన్ని వైపులా రహదారులతో అనుసంధానం చేస్తున్నాం. బీచ్ హైవే ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం' అని మంత్రి వివరించారు. ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు నాగమాధవి, అదితి గజపతిరాజు తదితరులు మంత్రి రామ్మోహన్ నాయుడు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్ వివరించారు. జిల్లా ఉన్నతాధికారులతోపాటు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం పాల్గొన్నారు.



# సొంత జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

**వివిధ అభివృద్ధి పనుకుల పలు శంకుస్థాపనలు**

**కలెక్టరేట్‌లో మొక్కనాటిన సీఎం**

**మహబూబ్‌నగర్,జూలై9(పీపుల్స్ మోటివేషన్):**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కలు నాటారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ కలెక్టర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. 2025 డిసెంబర్‌లోపు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి యాక్షన్ ఎ÷-లాన్ రూపొందించాలని సూచించారు. గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు.

# యస్.ఆర్ విద్యార్థులను అభినందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

**గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సాహించడం అభినందనీయం**

**కర్నూలు, జులై 09 (పీపుల్ మోటివేషన్):-**

ఇటీవల విడుదలైనటువంటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షా ఫలితాలలో ఆలిండియా లెవెల్ లో ర్యాంకు సాధించినటువంటి విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. అందులో స్థానిక కర్నూలు పట్టణంలోని యస్.ఆర్ విద్యాసంస్థల యందు చదువుకున్నటువంటి విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో కే.ప్రశాంత్ రెడ్డి 148వ ర్యాంక్, జేఈఈ అడ్వాన్స్ లో వేద వచన్ 127 వ ర్యాంక్ సాధించిన వీరిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపి ల్యాప్ టాప్ లు బహుమతులుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత వారికి మన రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థాయిలో ఉద్యోగం సృష్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలోని గ్రామీణ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా యస్.ఆర్ విద్యాసంస్థల యాజ మాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఇదే విధంగా యస్.ఆర్ విద్యా సంస్థలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ప్రోత్సహించి వారికి మంచి భవిష్యత్తును అందించాలని ఆశభావం





వ్యక్తం చేశారు. యస్.ఆర్ విద్యార్థులను విద్యాశాఖ మంత్రివర్యులు అభినందించడం పట్ల కర్నూలు యస్.ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇంచార్జ్ రఘువీర్ హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బుధవారం | జులై | 10 | 2024



# కష్టాల్లో చేనేత పరిశ్రమ

**మూతపడ్డ చేనేత సంఘాలు**

**ఆప్కో సంస్థను పునర్ధించాలి**

**వరి తర్వాత రెండవ పరిశ్రమ చేనేత**

**పిఠాపురం/యు కొత్తపల్లి, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

మనిషి జీవించాలంటే కూడు, గూడు, గుడ్డ, నీరు ఎంతో ప్రధానం. ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతన్న ఎంత అవసరమో, వస్త్రాన్ని అందించే నేతన్న కూడా అంతే అవసరముందనడంలో అతిశయోక్తిలేదు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేవరకు బట్టల ఆవశ్యకత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మానవాళికి వస్త్రాన్ని అందించడమే కాకుండా అగ్గిపెట్టెలో పట్టే ఆరడుగుల చీరను నేసి ప్రపంచాన్ని అబ్బురపరచిన చరిత్ర మన చేనేత కళాకారులది. చేతి నైపుణ్యంతో అందమైన చీరలను సృష్టించడం నేతన్నకు మాత్రమే సాధ్యం.భారతీయత సాంస్కృతిక కళలలో ఒకటైన చేనేత కళ ప్రపంచానికే ఆదర్శం, మరియు మన దేశానికి గర్వకారణం. దేశంలో వరి పంట తర్వాత రెండవ అతిపెద్ద పరిశ్రమ చేనేత అటువంటి పరిశ్రమ ఈనాడు కనుమరుగవుతుంది దానికి కారణం ప్రభుత్వాల వైఫల్యం గతంలో ప్రభుత్వాలు చేనేతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఆదుకునేవారు చేనేత సహకార సంఘంలో తయారుచేసిన వస్త్రాలను ఆప్కో సంస్థ ద్వారా కొనుగోలు చేసి మార్కెట్లో అమ్మేవారు. గత 15 సంవత్సరాల నుండి ఆప్కో సంస్థ నష్టాల్లో కూరుకుపోవడంతో చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలు ఇవ్వలేక చేనేత కార్మికులకు పని కల్పించలేకుండా సంఘాలు మూతపడ్డాయి. దీంతో చేనేత కార్మికులు మాస్టర్ వివర్స్ ను ఆశ్రమించారు. గతంలో చేనేత సంఘంలో నేత నేసేవారికి అనేక రకాలైన బెనిఫిట్స్ వచ్చేవి వాటిని చేనేత కార్మికులు ప్రస్తుతం కోల్పోయారు. కొద్దిరోజులు పోతే రాబోయే తరానికి ఈ చేనేత మగ్గం తెలియకపోవచ్చు. రాను రాను చేనేత వస్త్రాలు తగ్గి పవర్లూమ్స్ వస్త్రాలు రావడం జరుగుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి ఇంట్లో 3 లేక 4 చేనేత మగ్గాలు ఉండేవి అవి ప్రస్తుతం ఒకటి వరకు వచ్చాయి. కొంతమంది ఉపాధి లేక వేరే వృత్తికి వెళ్లిపోవడం జరుగుతుంది. మాస్టర్స్ వివర్స్ చేనేత కార్మికులకు పని కల్పించలేకపోతున్నారు తయారు చేసిన వస్త్రాలు నిల్వ ఉండడం ఎగుమతిలు లేకపోవడంతో పూర్తిగా పని కల్పించలేకపోతున్నారు. ఇదే కొనసాగితే రాబోయే రోజుల్లో చేనేత కార్మికులకు కష్టకాలమే!!! ప్రస్తుత ప్రభుత్వం చేనేత పరిశ్రమను ఆదుకొని గత పూర్వ వైభవం తీసుకురావాలని చేనేత సహకార సంఘాలు పునరుద్ధరణ చేయాలని ఆప్కో సంస్థ ద్వారా వస్త్రాలు కొనుగోలు చేసి విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చేనేత కార్మికులు ఆశిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధులు కేటాయించాలని.చేనేత కార్మికుడిగా గుర్తింపు కార్డు ఉన్నవాళ్ళకి మాత్రమే చేనేత రుణాలు ఇవ్వాలి.చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. రాజ్యాంగం ప్రకారం చేనేత కార్మికులకు స్వయం ఉపాధి కల్పించాలి.



**ముడి సరుకు పెరుగుదలు..**

ముడిసరుకు ధరలు పెరుగుదల – కాటన్/నూలు, సిల్క్, జనప ధరలు పెరగడంబీ ఎరువులు పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు కూడా పెరిగాయి. మౌలిక సదుపాయాల కల్పన – పెట్టుబడులు లేకపోవడంబీ ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావసరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో లేవు. మార్కెట్ల వ్యవస్థ సదుపాయాలు లేకపోవడం. ్ చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు %–%పేటెంట్' లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. బట్టల మిల్లులు, ఫ్యాక్టరీలు, పవర్లూముల నుంచి చేనేత పరిశ్రమ అన్యాయమైన పోటీ ఎదుర్కుంటోంది, చేనేత డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అయిపోతున్నాయి. పైగా ఫ్యాక్టరీలకి, పవర్లూములకి ప్రభుత్వ సబ్సిడీలు కూడా దొరుకుతాయి.ఇది నూతన యుగం, రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు %–%రిస్క్' లేకుండా వ్యాపారం చేయాలనుకోవడం కారణం. ఈ కారణాలతో వ్యాపారం పూర్తిగా దెబ్బతిని చేనేత పరిశ్రమ నష్టాల్లో ప్రస్తుతం ఉంది. కొన్నిచోట్ల నకిలీ చీరలు తయారుచేసి అమ్మడం. నూలు ధరలు పెరగడం ఇవన్నీ కూడా చేనేత పరిశ్రమ ఎదుగుదలకు దెబ్బతీశాయని కొంతమంది చేనేత కార్మికులు వాపోతున్నారు.

# ద్వి చక్ర వాహనదారులకు శిరస్త్రాణము తప్పనిసరి మరియు ర్యాగింగు పై అవగాహన సదస్సు






**కర్నూలు, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ మరియు హాస్పిటల్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కు సంబందించిన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్. మనోహరు మంగళవారం అనగా 09.07.2024 న జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ మరియు హాస్పిటల్ నందు అవగాహన నిర్వహించి డబ్ల్యూ.పి.లో హైకోర్టు (పిల్)న%శీ%. 116/2024 తీర్పు ప్రకారం ద్విచక్ర వాహనదారులు రక్షిత శిరస్త్రాణాము (హెల్మెట్) మోటారు వాహనాల చట్టం మరియు దాని క్రింద రూపొందించిన నియమాలు శిక్షపరమైన నిభందనలు మొదలైన వాటి యొక్క దుష్ప్రభావాల గురించి, హెల్మెట్ వాడకం ను టూ వీలర్ నడిపే వారికీ అవగాహన కల్పించాలని ప్యానెల్ లాయర్లు కు, పారా లీగల్ వొలున్టీర్స్ కు, కోర్టు సిబ్బంది కి షార్ట్ ఫిల్మ్ వేసి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారినపడకుండా ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలన్నారు. వాహనదారుని తో పాటు వారితో ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. మరియు ఈ కార్యక్రమంలో ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ర్యాగింగ్ యొక్క దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు మరియు ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. నేరం యొక్క తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుంది అని తెలియజేశారు. ర్యాగింగ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన నిర్వహించడం మరియు ర్యాగింగ్లో పాల్గొనడంపై శిక్షాస్పద నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు ర్యాగింగులో పాల్గొన్న అందుకు ప్రోత్సహించిన వారికి శిక్ష విధించబడును, దీని వల్ల విద్యార్థులకు భవిష్యత్ లో సమస్యలు ఏర్పడును. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎస్.మనోహర, జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ ప్రిన్సిపల్ వై.మురళిధర రెడ్డి, జిల్లా రవాణా కమిషనర్ శ్రీధర్, ట్రాఫిక్ సి.ఐ. గౌతమి, ఆర్.టి.ఓ. రమేశ్, తాలూకా సి.ఐ. ఎం.శ్రీధర్, కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కర్నూలు, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాయలసీమ విశ్వవిద్యాలయం శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి నిరంతరంగా విద్యార్థుల యొక్క సమస్యల కోసం గత 75 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తూ చట్టసభలలో చట్టాలను రూపొందించే వరకు ఉద్యమాలను చేసిన ఘనత కేవలం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కే దక్కుతుంది. అటువంటి విద్యార్థి దినోత్సవాన్ని ఈరోజు రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈ కాషాయపు జెండాను ఎగరవేయడం ఎంతో సంతోషకరమైనటువంటి విషయమని రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సైతం జాతీయ భావాలు కలిగినటువంటి విద్యార్థులుగా తయారు కావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేటు ఎర్రి స్వామి, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు,పూర్వ విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.






# గౌరు చరిత రెడ్డి గెలుపుతో మొక్కు తీర్చుకున్న కార్యకర్త



**పాణ్యం, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గెలిచి టిడిపి అధికారంలోకి వస్తే 101 టెంకాయలు కొడతానని మొక్కుకున్నా కార్యకర్త మంగళవారం తన మొక్కులను తీర్చుకున్నాడు. పాణ్యం నియోజకవర్గంలోని కందికాయ పల్లె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మండ్ల ఈశ్వరయ్య పాణ్యం లోని పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలస్వామి ,నారాయణ, లక్ష్మయ్య, రమేష్ ,పరమేష్, శివ శంకర్ ,నాగన్న ,నాగేంద్ర, శివ ,రాజేష్ ,రామకృష్ణ, గోవిందు, సుబ్బు, రవి, ప్రసాద్ ,మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట- బి.వీరభద్ర గౌడ్




**ఆలూరు, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు తాలూకా తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బి.వీరభద్ర గౌడ్ తెలుగుదేశం పార్టీ తీసుకున్న ఉచిత ఇసుక పాలసీ విధానంపై ఆలూరు టీడీపీ ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా మన తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, సమైక్యాంధ్ర మరియు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఉచిత ఇసుక పాలసీ విధానం పేద,బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన విధానానికి ఎంతో తోడ్పడు తుందని ఇంచార్జి వర్యులు బి.వీరభద్ర గౌడ్ అన్నారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు గిరిమల్లేష్ గౌడ్ మరియు ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు అలాగే ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కక్ష్యపూరితంగానే నన్ను విధుల నుంచి తొలగించారు

**ఎపిఎమ్,సిసిల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి..**



**శ్రీరంగాపూర్/వనపర్తి, జులై 09 (పీపుల్స్ మోటివేషన్):-**

తనపై వ్యక్తిగతంగా ఉన్న కోపంతో కక్ష్యపూరితంగా విధుల నుంచి తొలంగించారని శ్రీరంగాపూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహిళ సమఖ్య గ్రామ మాజీ విఒఎ బాలచెన్నమ్మ అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.2023 నుంచి గ్రామ విఒఎ గా విధులు నిర్వర్తిస్తున్నట్లు,ఏ తప్పు చేయకుండానే తనకు తెలియకుండా తనని విధుల నుంచి తొలగించారని, తనకంటు ముందు విఒఎగా పని చేసిన ఆనంద్ అనే వ్యక్తి ఫ్రాడ్ చేసినట్లు నిర్ధారన కావడంతో గ్రామస్తుల సమక్షంలోనే అతనని విఒఎగా తొలగించారని, ఎపిఎమ్, సిసిలు ఆనంద్తో చేతులు కలిపి తనని మానసికంగా వేదిస్తున్నారని, తన వల్ల ఏదైన తప్పు జరిగితే గ్రామ ప్రజల సమక్ష్యంలో నిర్ధారణ చేసి తనని విధుల నుంచి తొలగించాలని, అధికార అహంతో ఏతప్పు చేయని తనని విధుల నుంచి తొలగించిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాలచెన్నమ్మ కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆలయాల అభివృద్ధికి కృషి

- ఎములాడ కొండగట్టు ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తా
- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో మాట్లాడాను
- కసితో ప్లాన్ ప్రకారం ఆలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నా
- పార్టీలకు సంబంధం లేని వ్యక్తినే కుల సంఘాల బాధ్యులుగా నియమించాలి
- రాజకీయ జోక్యం పెరిగితే కుల సంఘాలు చీలే ప్రమాదం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

**వేములవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** ఎములాడలో మున్నూరుకాపు సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేసి తీరుతానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఆయా ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ ను కలిశానన్నారు. అవసరమైతే ఆయనను సైతం ఎములాడకు తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తానన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణకాశీ వేములవాడకు విచ్చేసిన నేపథ్యంలో ఎములాడ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ఎములాడ రాజన్నతోపాటు కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక ప్రకారం కసితో పనిచేస్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా పట్టణంలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి సంబంధించి భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ. జై శ్రీరామ్ అనేటోల్లు నిజమైన మున్నూరు కాపులు. ఇయాళ మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం సంతోషంగా వుంది. సంఘ భవన నిర్మాణం కోసం నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా నని హామీ ఇచ్చారు. ''మీరంతా కష్టపడి పనిచేసినందుకే నేను గెలిచి మంత్రి ని అయ్యాను. నా గెలుపుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా సహకరించారు. నాకు భారీ మెజారిటీ అందించిన వేములవాడ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తా. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తా అని తెలిపారు. ను అన్ని కుల సంఘాలకు నిధిలిచ్చిన. దయచేసి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వ్యక్తులను కుల సంఘాల బాధ్యతలు అప్పగించాలి. పొరపాటున పార్టీలు జొరబడితే కుల సంఘాలు చీలే ప్రమాదముంది. అందరి సహకారంతో కుల సంఘాలు అభివృద్ధి కావాలి. అని పేర్కొన్నారు.



## రిటైర్ మెంట్ వృత్తి కే కానీ వ్యక్తిత్వానికి కాదు

### ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డును సన్మానించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు షేక్. మాస్తాన్ హ ఎచ్ సి 595 ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఏ అర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డ్ ఆర్ ఐ సురేష్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, నాగరాజు, రవి హోంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రమాద బాధితులను పరామర్శించిన దేవినేని

**విజయవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**





ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ప్రమాదంలో గాయపడి గొల్లపూడి ఆంధ్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి దేవినేని ఉమా మంగళవారం పరామర్శించారు. బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దేవినేని ఉమా మాట్లాడుతూ ఎన్ టి టి పి ఎస్ లో జరిగిన దుర్ఘటనపై సమగ్ర విచారణ చేస్తామని బాధితులకు అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో జరిగిన దురాగతలు, హడావుడిగా ఎన్నికల ముందు ప్రారంభం చేసిన పాపాలే ఈ దుర్ఘటనకు కారణం. నట్టు బోల్టు మార్చడానికి కూడా పది రూపాయలు వెతుక్కునే పరిస్థితికి థర్మల్ పవర్ స్టేషన్ తీసుకొచ్చారు . వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు బూడిద దోచుకొని ఇబ్రహీంపట్నాన్ని బూడిదపట్నంగా మార్చారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఏగా చెప్పుకొని థర్మల్ పవర్ స్టేషన్ల పని చేసేది సీఈ స్థాయి అధికారులను శాసిస్తున్నాడు. క్వాలిటీ బూడిదను లోపల రాల్చుకొని సిమెంట్ ఫ్యాక్టరీలకు అమ్ముకున్నారు . బూడిద చెరువులో బూడిద అమ్ముకొని కోట్లు దండుకున్నారు. నార్ల తాతారావు, మల్లెల పద్మనాభరావు, గారు అందరూ దీన్ని జాగ్రత్తగా చూసుకున్నారు గత తెదేపా హయంలో చంద్రబాబు నాయుడు ఎటువంటి పాపాలు జరగకుండా కాపాడారని అన్నారు. గత ఐదేళ్లు బూడిద ఎవరు దోచుకుతున్నారో వీటన్నిటిపై విచారణ జరిగేలా మంత్రి గొట్టిపాటి రవి, మంత్రి వాసంశెట్టి సుభాష్ చర్యలు తీసుకుంటామన్నారు.

## ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల అందోళన

**హైదరాబాద్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** డీఎస్సీని వాయిదా వేయాలని ఉస్మానియా వేదికగా డీఎస్సీ అభ్యర్థులు అర్ధరాత్రి ఆందోళన నిర్వహించారు. నిన్న ప్రభుత్వం తమ సమస్యలను నెరవేర్చాలంటూ ఆందోళన చేసిన డీఎస్సీ అభ్యర్థులను అరెస్టు చేసి సిటీ కాలేజీ గ్రౌండ్ లో ఉంచారు.రాత్రి సిటీ కాలేజ్ నుండి ఉస్మానియా క్యాంపస్ వరకు అర్థరాత్రి డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా ఉస్మానియా యూనివర్శిటీకి చేరుకొని ఆందోళన చేపట్టారు. రాత్రి అవుతున్నా మహిళలు అని చూడకుండా.. లైట్లు లేకపోయినా అక్కడే ఉంచారు. కనీసం తాగడానికి నీళ్ళు లేక లైట్లు ఆపేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి ఆందోళన పట్టించుకోని విద్యాశాఖ ప్రకటించిన విధంగా జులై 11 నుండి హాల్ టికెట్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. యదావిధిగా జులై 18 నుండి డి.ఎస్.సి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు వెల్లడించింది. దీంతో మా ఆందోళనను అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే డీఎస్సీని 3 నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. గతంలో టెట్ ఎగ్జామ్ వ్రాసి అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పటికే ఆలస్యమైందన్నారు. కావున వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఇప్పుడు మధ్య టెట్ లో అర్హత సాధించిన వారే వాయిదా కావాలంటున్నారు. వీరి ఆందోళనకు విద్యార్థి నాయకులెవరు మద్దతు ఇవ్వకపోవడం గమనార్హం. కానీ ప్రభుత్వం మాత్రం వందల సంఖ్యలోనే ఉద్యోగాలు ఇస్తూ వారిని నిరాశకు గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఇక మరోవైపు తెలంగాణలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం నో చెబుతోంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు యథావిధిగా జరుగుతాయని వెల్లడించింది. అభ్యర్థులు సాయంత్రం 5 గంటల నుంచి వెబ్సైట్లో డీఎస్సీ హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

## బాలుడిని బలిగొన్న నకిలీ వైద్యం

**ఎమ్మిగనూరు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**



గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో నకిలీ వైద్యుడు వేసిన ఇంజెక్షన్ వికటించి అదే గ్రామానికి చెందిన 12 ఏళ్ల బాలుడు రాజేష్ మృతిచెందాడు. ఈ విషయం సోమవారం వెలుగులోకి వచ్చింది. రాజేష్ కు 10 రోజుల క్రితం జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక వైద్యుడు బడేసాహెబ్ ను ఆశ్రయించారు. ఆ వైద్యుడు బాలుడికి ఇంజెక్షన్ వేసిన అనంతరం మూడు రోజులకు ఇంజెక్షన్ వేసిన చోట గడ్డ ఏర్పడింది. ఆ తరువాత గడ్డ నుంచి చీము, రక్తం కారడం తీవ్రం కావడంతో తల్లిదండ్రులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ వారం రోజుల పాటు వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదు. పరిస్థితి విషమించి బాలుడు శరీరం నుంచి చీము, రక్తం రావడంతో పాటు కండ కూడా ఊడిపోవడం, శరీరంలోని ఇతర భాగాలు కూడా చెడిపోయి ఆదివారం చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. బాలుడికి వైద్యం చేసిన ఆ వైద్యుడు గ్రామంలో పశువులకు కూడా వైద్యం చేస్తాడని ఆ గ్రామంలో చెప్పుకుంటున్నారు. ఆ వైద్యుడు పదో తరగతి లోపే చదివినట్లు గ్రామంలో ప్రచారం ఉంది. గత 20 రోజుల క్రితం ఈ వైద్యుడు వేసిన ఇంజెక్షన్ కారణంగా శరీరంపై గడ్డలు వచ్చి చీము కారి కోలుకోలేక 60 ఏళ్లు నిండిన మరో వ్యక్తి మృతి చెందినట్లు కూడా ఆ గ్రామంలో ప్రచారం జోరుగా సాగుతోంది. బాలుడు మృతి చెందిన విషయమై తల్లిదండ్రులు ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. వైద్యారోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే నకిలీ వైద్యులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మంగళగిరి లో వ్యాపారస్తులను కొత్త తరహాలో మోసం చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

**మంగళగిరి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** వ్యాపారస్తుల ఫోన్ పే క్యూఆర్ కోడ్ పై గుర్తుతెలియని వ్యక్తులు వారి ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అంటించి వ్యాపారస్తులను కొత్త తరహాలో మోసం చేస్తున్న వైనం. మంగళగిరి పట్టణంలోని అన్నపూర్ణ డీలక్స్, పాత కూరగాయల మార్కెట్ వద్ద గత నాలుగు రోజులుగా జరుగుతుంది. ఇప్పటికే కొందరు వ్యాపారస్తులు లక్షల రూపాయలకు పైగా దోపిడీకి గురయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు రోజులుగా మంగళగిరి పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్, పాత కూరగాయల మార్కెట్ సెంటర్లలో వ్యాపారస్తులు తమ కార్యకలాపాలు ముగించుకొని ఇంటికి వెళ్తున్నారు. ఆ తరువాత రాత్రి సమయాలలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బయట గోడలకు, బోర్డులకు, వ్యాపారస్తులు అంటించిన ఫోన్ పే క్యూఆర్ కోడ్ ను స్కానర్లపై, గుర్తుతెలియని వ్యక్తులు వారి ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అంటించి వెళ్ళిపోతున్నారు . ఉదయం యధావిధిగా షాపుకు వచ్చిన వ్యాపారస్తులు తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఫోన్ పే చేసి కస్టమర్లు వెళ్లిపోతున్నారు. ఇది గమనించకపోవడంతో వ్యాపారస్తులు తమ ఖాతాలోకి డబ్బులు రావడం లేదని వాపోతున్నారు.తీరా ఎందుకు రావడం లేదని చూసుకోవడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను వారి స్టిక్కర్లపై అంటిస్తున్నట్లు వారు గుర్తించారు. దీనిపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయ పరిస్థితిలో వ్యాపారస్తులు ఉన్నారు. బ్యాంక్ అధికారులక??? పోలీసులక???? అనే అయోమయ స్థితిలో ???? వ్యాపారస్తులు ఉన్నారు. ఇదే కొనసాగితే మా పరిస్థితి ఏమిటి అని పలువురు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇక్కడితో ఆగుతుందా ఇంకా విస్తరిస్తుందా అనే భయంతో ఉన్న వ్యాపారస్తులు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన కేతిరెడ్డి మోహన్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలోని మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ సమయంలో ధైర్యంగా ఉండాల్సిందిగా కుటుంబ సభ్యులను కోరారు.. ఈ కార్యక్రమంలో కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి,జెట్టి లింగం, నర్సారెడ్డి, జనీల్, గంగా నరసయ్య, శేఖర్ రెడ్డి, స్వామి, వెంకటి, సైదు గంగాధర్ ,తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన

### సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

**సిద్దిపేట, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. గంజాయి ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి అలవాటు పడితే జీవితాలు దుర్భరంగా మారుతాయని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు ఎవ్వరూ బానిస కావద్దని, తల్లి దండ్రుల పడుతున్న కష్టాన్ని చూసుకుంటూ చదువుకోవాలని సూచించారు. మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనైనా బతకవచ్చని తెలిపారు. మీరు ఉంటున్న ప్రదేశంలో కానీ మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ అమ్ముతున్నట్లుగానే తెలిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మధ్యకాలంలో కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి. చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసినచో అమౌంటు ఫ్రిజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట్ బాక్సులు, లోన్ యాప్ ,పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ శ్రీజ, బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జ్ సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి... "సెక్యూరిటీ" కి భద్రత కరవు...

**శ్రీకాళహస్తి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**



శివుడిని కొలిస్తే సుఖ సంతోషాలు.. భోగ భాగ్యాలు కలుగుతాయని.. ఎటువంటి ఆటంకాలు ఏర్పడవని భక్తులు నమ్ముతారు. రాహు కేతువులు కూడా పరారవుతారని విశ్వాసం. అయితే ఆయననే నమ్ముకున్న సెక్యూరిటీ బ్బందికి మాత్రం ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. ప్రైవేటు ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి మూడు నాలుగు నెలలకు ఒకసారి జీతాల చెల్లింపు జరుగుతున్నది. ప్రస్తుతం నాలుగు నెలలకు జీతాలు చెల్లించాల్సి ఉంది. కాంట్రాక్టు గడువు ఎన్నికలకు ముందే తీరిపోయింది. అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో టెండర్లు పిలవడానికి వీలులేక పొడిగిస్తున్నారు. పది రోజుల క్రితం టెండర్లు కూడా జరిగాయి. అవి ఏ దశలో ఉన్నాయో తెలీదు. ఒంగోలుకు చెందిన ఏజెన్సీ ద్వారా జీతాలను చెల్లించాల్సి ఉంది. సంస్థ నిర్వాహకుడు శ్రీకాళహస్తి కి రావడం లేదు. వచ్చినా బిల్లులను పెట్టడం లేదు. అధికారులు కూడా అడగడం లేదు. దీంతో సిబ్బంది ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. విద్యా సంస్థలు తిరిగి ప్రారంభమయ్యాయి. పిల్లల చదువు కోసం ఫీజులు చెల్లించడం, యూనిఫామ్ తదితర అవసరాలకు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఇంటి అద్దెలు చెల్లించలేక తప్పించుకు తిరుగు తున్నారు. అధికారులకు తెలిసినా ఏమీ పట్టించుకోవడం లేదు. ఏజెన్సీ నిర్వహకుడిని ప్రశ్నించడం లేదు. తమ బాధలు తీర్చాలని రాష్ట్రం నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా భక్తులు శ్రీకాళహస్తి ఆలయానికి వస్తున్నారు. ఆలయంలో పనిచేసే మా బాధలు ఎవరు తీరుస్తారు శివయ్య అని సెక్యూరిటీ సిబ్బంది ఆవేదన చెందుతున్నారు.ఈవో కార్యాలయం వద్దకు వాహనాలు రాకుండా సిబ్బంది కట్టడి చేస్తున్నారు. అయితే ఒక అధికారి ద్విచక్ర వాహనాన్ని మాత్రమే అనుమతిస్తున్నారు. దీనిపై అధికారులు, సిబ్బంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈవో ఇచ్చిన ఆదేశాలు ఆ అధికారికి వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు..

## డ్రగ్స్ గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి

- గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం
- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ అశోక్




**జగిత్యాల, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమం లో బాగంగా ఈ రోజు స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. కావున డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాదంచాలనీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఆశ్రయించాలి అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ మరియు వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు

**కర్నూలు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :** ఈరోజు పత్తికొండ మండలంలోని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు కమిషనర్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారులు మరియు పత్తికొండ మండలంలోని విత్తనాలు మరియు ఎరువులు పురుగుమందుల అమ్మే దుకాణాలపై తనిఖీలు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగాశ్రీ రామ ఆగ్రో ట్రేడర్స్ లో విత్తనాలపై తనిఖీలు నిర్వహించడం జరిగింది . అందులో టమోట మిరప మొదలగు విత్తనాలకు సంబంధించిన రికార్డులు స్టాకు నిలువలు తనిఖీలు నిర్వహించి అనుమతి పత్రాలులేని 269 kg ల 373000/-(మూడు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు ) విలువ చేసే టమోట మిరప మొదలగు విత్తనాల అమ్మకాలు నిలుపదల చెయ్యడం జరిగింది అలాగే ఎరువులు మరియు విత్తనాలు పురుగుమందులు నాణ్యత లేకుండా నకిలీ విత్తనాలను నకిలీ ఎరువులను పురుగుమందులను ఎవరైనా అమ్మకాలు జరిపినట్లు తనిఖీలు తేలిదే వాళ్ల యొక్క లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేస్తామని గట్టిగా డీలర్లు అందరికీ హెచ్చరికలు చేయడం జరిగినది ఎవరు కూడా రైతులకు కల్తీ విత్తనాలను మొదలగు పురుగులు ఎరువులను అమ్మ రాదు. ఆ విధంగా అమ్మకాలు చేసినారని ఎవరైనా కంప్లైంట్ ద్వారా తనిఖీలు తేలితే వాళ్లపై తప్పనిసరి క్రిమినల్ కేసులు పెట్టి కఠిన శిక్షలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు కార్యక్రమంలో

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । జూలై । 10 । 2024
జనరల్ న్యూస్ 05

## తెలంగాణ లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
తెలంగాణలో స్కిల్ యూని వర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి, ఆదేశాలు జారీ చేశారు.అసెంబ్లీ సమావేశాలకు ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో రావాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు సీఎం సూచించారు.నివేదిక ఆధారంగా 24 గంటల్లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుం దని తెలిపారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పా టు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నం దున..సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించా లని చెప్పారు.కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ ఐదు రోజు లకు ఓసారి సమావేశ కావాలని సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు.

## ఏసీబీ కి చిక్కిన ఎస్సై.. జర్నలిస్టు




**మెదక్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
లంచం తీసుకుంటుండగా ఓ ఎస్సైని ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మధ్యవ ర్తిగా వ్యవహరించిన ఓ జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు.-మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ స్టేషన్ ఎస్సై ఆనంద్ గౌడ్ ఇసుక తరలిస్తున్న ఓ టిప్పర్ ను పట్టుకున్నాడు. స్వాధీనంలో ఉన్న టిప్పర్ ను ఇవ్వడానికి 20 వేల రూపాయలు డిమాండ్ చేసాడు. బిక్కనూర్ కు చెందినజర్నలిస్టు, మస్తాన్ మధ్యవర్తి గా ఉన్నాడు. బాధితుడి పిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు "లంచం" తీసుకుంటుండగా సోమవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## కూటమిలో నామినేటెడ్ పంపకాలు..

### పదవులు కోరుతున్న జనసేన.. బిజెపి

**అమరావతి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల పంపకాలపై టిడిపి కూటమిలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివరా లను సోమవారం ఉదయం లోపు అందించాలని సాధారణ పరిపాలనశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. వీటితోపాటు సొసైటీ, ప్రత్యేక బాడీల్లో ఉన్న పోస్టుల వివరాలు కూడా అందించాలని తెలిపింది. దీంతో కూటమి లోని పార్టీలు ఏ పార్టీకి ఎన్ని పోస్టులు ఇవ్వాలి, ఏ పోస్టులు ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై కసరత్తుజరుగుతోంది. వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. వీటిల్లో 25 చైర్మన్ పోస్టులు జనసేన కోరినట్లు తెలిసింది. అయితే జనసేనకు, బిజెపికి ఎన్ని కేటాయిస్తారనేది తెలియాల్సి ఉంది. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడం తో ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు కూటమిలో ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినే టెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు. మూడేళ్ల వరకు ఎమ్మెల్సీ పోస్టులు కూడా ఖాళీ అయ్యే అవకాశం లేదు. కేవలం ఐదు ఖాళీలు మాత్రమే వచ్చే ఏడాది రానున్నాయి. మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంలో ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిప దికగా అంతర్గతంగా ర్యాంకులు ఇవ్వాలని యోచిస్తోంది. ఇందుకు అనుగుణంగా పదవుల్లో అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తు లను తొలుత టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

## అగనంపూడి జాతీయ రహదారిపై దారుణ హత్య



**విశాఖపట్నం, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
మల్కాపురం ఏడుగుడులు ప్రాంతానికి చెందిన కిరణ్ పై గంగవరం కు చెందిన కోర్లయ్య కత్తి తో దాడి చేసాడు. ఇటీవలే అగనంపూడి ఆసుపత్రిలో కిరణ్ భార్య ఆడ శిశువుకు జన్మనిచ్చింది. భార్యను బిడ్డను చూసి ఇంటికి వెళ్తున్న సమయంలో కోర్లయ్య బైక్ తో ఢీ కొట్టి అనంతరం దాడి కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తరువాత నిందితుడు దువ్వాడ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. నిందితుడు కోర్లయ్యకు కిరణ్ అత్తకు అక్రమ సంబంధం ఉన్నట్టు అనుమానం. దువ్వాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ దుకాణాల తనిఖీలకు

# మంగళం పాడారా?

**90 శాతం దుకాణాల్లో అక్రమాలు అవినీతి**
**ముడుపులతో సరి**
**వాహనాలు ఉన్న బ్లాక్ మార్కెట్ కు తరలి పోతున్న రేషన్ బియ్యం**
**తిలాపాపం తలా పిడికెడు**



**బద్వేలు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
రేషన్ దుకాణాల తనిఖీలకు రెవెన్యూ అధికారులు మంగళం పాడారా ? వారి వ్యవహారం చూస్తుంటే అవుననే సమాధానాలు ఎక్కువగా వినిపిస్తు న్నాయి. బద్వేలు గోపవరం మనలాల్లో దాదాపు 60 కి పైగా దుకాణాలు ఉన్నాయి 90 శాతం పైగా రేషన్ దుకాణాల్లో అనేక అక్రమాలు జరుగు తున్నాయి. ఈ విషయం సంబంధిత అధికారులు కూడా బాగా తెలుసు. ప్రభుత్వం ఇటీవల రేషన్ ఇచ్చేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది వీటిలో కొన్ని వాహనాలు ఎప్పుడో మూలనపడ్డాయి. పనిచేస్తున్న వాహనాల ద్వారా బియ్యము ఇతర సరుకులు పంపిణీ జరుగుతున్నప్పటికీ వాటిలో అధిక భాగం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు కూడా ప్రవేట్ సంభాషణలో అంగీక రిస్తున్నారు. నెలవారి ముడుపులకు అలవాటుపడ్డ కొందరు అధికారులు కొంతమంది సిబ్బంది కనీసం తనిఖీలు చేసిన దాఖలాలు కూడా లేవు. ఫిర్యాదులు వస్తే రేషన్ షాపులు తనిఖీలు చేస్తామని వితండ వాదాన్ని అధికారులు వినిపిస్తున్నారు. మొదటినుంచి వీరి వ్యవహారం ఇలాగే ఉంది రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు అన్ని ఇన్ని కావు. ప్రతి సరుకులో కోత విధిస్తున్నారు. ముఖ్యంగా బియ్యం విషయంలో కేజీ నుండి మూడు కేజీల వరకు తగ్గించి బ్లాక్ మార్కెట్ కు పంపుతున్నారు. ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే. రేషన్ దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలు అధికారులకు బాగా తెలుసు కానీ వారిస్తున్న ముడుపులు వారి చేతులు కట్టేస్తున్నాయి. కొంతమంది రేషన్ దుకాణాల వారితో బాధ్యత కలిగిన సిబ్బందికి విడదీయరాని సంబంధాలు ఉన్నాయి. ఇది కూడా ఎవరు కాదనలేని నిజం బ్లాక్ మార్కెట్ చేసేవారు. విలాసవంత మైన వాహనాల్లో తిరుగుతూ నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తూ కేవలం కార్యాలయాలకు పరి మితమయ్యారు. ఇది కూడా ఎవరు కూడా కాదనలేని పచ్చి నిజం. విలా సంతమైన వాహనాలు కూడా రేషన్ డీలర్లు ఇచ్చిన ముడుపులతో కొనుగోలు చేసినవే అధికారులు సిబ్బంది రేషన్ దుకాణాలను మొక్కుబ డిగా తనిఖీలు చేసిన పాపాన ఇంతవరకు పోలేదు. ఇది డీలర్లకు వరంగా మారింది. దుకాణాలకు వచ్చిన సరుకులు రేషన్ కార్డుదారులకు సక్రమంగా ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం కూడా సంబంధిత అధికారులకు బాగా తెలుసు. బియ్యము ఇతర సరుకులు అక్రమంగా రవాణా చేసే స్మగ్లర్లతో చేతులు కలిపిన మెజార్టీ డీలర్లు బియ్యాన్ని ప్రజలకు అందివ్వకుండా వేరు వేరు మార్గాల ద్వారా తరలించ వలసిన చోటికి ప్రతినెల తరలిస్తున్నారు. ఈ విషయం కూడా అధికారు లకు ఎంతో బాగా తెలుసు. అయినప్పటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందవలసిన సరుకును తూకాల్లో కోత విధిస్తూ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నారు ఇదేమి అన్యాయమని ఎవరైనా నిలదీస్తే మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోమని కొంతమంది డీలర్లు ప్రజలపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. కొంతమంది డీలర్లు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారంటే వారి వెనుక ఎవరున్నారో చెప్పకనే తెలిసిపోతుంది. బద్వేలు గోపవరం మండలాల్లో దాదాపు 90 శాతం పైగా దుకాణాల్లో ఈ తతంగమే నడుస్తుంది. హక్కులు కమిషన్ల కోసం పోరాడే డీలర్లు ప్రజల నోరు కొట్టడం దారుణం దీనికి కొంతమంది అధికారులు మరి కొంతమంది సిబ్బంది వంత పాడడం విచిత్రం ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలు జరగకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా పనిచేయా లని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదే పదే చెబుతున్నప్పటికీ ఫలితం మాత్రం ఎక్కడ కానరావడం లేదు ముఖ్యమంత్రి ఆశయాలకు ఆదేశాలకు కొందరు అధికారులు సిబ్బంది తూట్లు పొడుస్తున్నారు రేషన్ దుకాణాలు కనీసం మొక్కుబడిగా తనిఖీ చేయకపోవడం వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతుంది ఫిర్యాదులు వస్తేనే రేషన్ దుకాణాలు తనిఖీ చేస్తామని చెబుతున్న అధికారులు ముడుపులు దండుకోవడంలో మాత్రం అందరి కంటే ముందు ఉంటారు. రేషన్ దుకాణాల నుంచి స్మగ్లర్ల నుంచి నెలవారి ముడుపులు ఎంత తీసుకుంటారు అనే విషయం త్వరలో బట్టబయలు కానుంది. ముడుపుల వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉందనే వివరాలు త్వరలో తెలుస్తాయి ఈ ముడుపుల విషయంలో తిలాపాపం తల పిడికెడు అనే చందంగా చాలా కాలంగా కొనసాగుతుంది.

## నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ "ప్రజాదర్బార్"





- సమస్యలను విన్నవించేందుకు 14వ రోజు భారీగా తరలివచ్చిన ప్రజలు
- నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ.. అంటూ మంత్రి ఆత్మీయ
- విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి

**అమరావతి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లీ అంటూ ఆత్మీయంగా పలకరిస్తున్న యువనేత.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలు వరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. 14వ రోజు ప్రజాదర్బార్ కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి..**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించిందని, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపీజీసీఏ ఎస్ యూనియన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, పాఠశాలల విలీనం వల్ల పని ఒత్తిడి పెరిగిందని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కనీసం వేతనం అమలుచేయడంతో పాటు అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆయాలు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను విన్న మంత్రి లోకేష్... పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి..**
పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం మెల్లంపూడికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని మంగళగిరి హుడా కాలనీకి చెందిన షేక్ మౌలాలి కోరారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న తాడేపల్లి కిస్ట్నా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేసీ వర్క్స ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ ప్రాంతంలో తాగునీటి సరఫరాతో పాటు వీధి లైట్లు ఏర్పాటుచేయాలని ఆత్మకూరులోని సీతారామ అపార్ట్ మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అక్ర మాలపై న్యాయ విచారణ జరిపించి, తక్షణమే వైస్ ఛాన్స్ లర్ ను నియ మించాలని విశాఖకు చెందిన ఏపీ బీసీ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న తనను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని, తిరిగి ఉద్యోగం కల్పించాలని ఎన్. మహేశ్వరి కోరారు. శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డీసీ ఉన్నూరు సాహెబ్ కోరారు. గుంతకల్లు నియోజకవర్గం కసాపురం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ కు మరమ్మతులు చేయించి 8 గ్రామాల ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని వై.జీవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న దివ్యాంగ ఉద్యో గులకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని విజయవాడకు చెందిన ఏపీజీఎస్ డబ్ల్యూఎస్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతి నిధులు విజ్ఞప్తి చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారికి పరీక్ష నిర్వహించాలని, అర్హత పత్రాలు మంజూరు చేయాలని, ఆర్ఎంపీ బోర్డు ఏర్పాటుచేయాలని నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

## సెప్టిక్ ట్యాంక్ లో పడిన బాలుని పరిస్థితి విషమం

**పెద్దపల్లి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
సెప్టిక్ ట్యాంక్ లో పడి బాలుడు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మహ బూబాబా ద్ కు చెందిన కూలీలు రాముల మ్మ శ్రీనివాస్ ఏడేళ్ల కుమారుడు విలియమ్స్ ప్రభు త్వాసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్ లో పడిపో యాడు. వివరాల్లోకి వెళ్లితే మంగళవారం బాలుడి తండ్రి శ్రీనివాస్ విరోచనాలతో ఆసుప త్రిలో చేరాడు. ఈ క్రమంలో బాలుడు ఆడుకుంటూ సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయినట్లు పలువురు గుర్తించి బయటకు తీశారు. అప్పటికి బాలుడు మురుగు నీరు తాగడంతో తీవ్ర అస్వస్థ కు గురయ్యాడు. వైద్య చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం బాలున్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా బాలుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రభు త్వాసుపత్రి లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల సెప్టిక్ ట్యాంక్ హోల్ తెరిచి ఉండటంతోనే ఈ ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు, పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే ఇంత ఘోరం జరుగుతుందని అను కోలేదని ఆ తల్లితండ్రులు రోదిస్తుంటే పలువురి కళ్ళు చెమర్చాయి. జిల్లా కేంద్రంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఇక మండల, గ్రామాల్లోని ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఉన్నతా ధికారులు అర్ధం చేసుకోవాలి. బాద్యులపై చర్యలు తీసుకొని, ఆ బాలునికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఏపీ లో ఈనెల 16న సీఎం చంద్రబాబు కేబినెట్ సమావేశం

**అమరావతి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
**ఈ నెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు సెక్రటేరియట్లోని ఫస్ట్ బ్లాక్లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ కానుంది. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, ఎన్నికల హామీలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ సమావేశంలో చర్చించే అంశాలను ఈ నెల 11న సాయంత్రం 4 గంటల లోపు శాఖలవారీగా అందజేయాలని అధికారులను ఆదేశించింది ప్రభుత్వం. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా ఇతర మంత్రులు పాల్గొంటారు.**

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రేవంత్ చెప్పినట్టే చేద్దాం..





**హైదరాబాద్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
సీఎం రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు చెబితేనో నా బాధ్యత నాకు గుర్తు రాదని నేను ఎప్పుడు బాధ్యతతోనే ఉంటానంటూ హీరో సిద్ధార్థ్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. డ్రగ్స్‌పై కచ్చితంగా సినిమా వాళ్లు వీడియో చేయాలన్న ప్రతిపాదనపై భారతీయుడు 2 ప్రెస్‌మీట్‌లో అతను ఇలా స్పందించాడు. కాసేపటికి మరో వీడియో రిలీజ్ చేశాడు. తన మాటలను వక్రీకరించారని... ఇలాంటి విషయాల్లో ప్రభుత్వాలకు తన సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని అన్నాడు. రేవంత్ రెడ్డి చెప్పినట్టు పిల్లల భవిష్యత్ మనలాంటి వాళ్లపై కూడా ఆధార పడి ఉంటుందని అందుకే డ్రగ్స్‌కు దూరంగా ఉంచడం అందరి బాధ్యత అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తన ఫుల్ సపోర్టు ఉంటుందని చెప్పుకొచ్చాడు. కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు.. సినీ పరిశ్రమపై ప్రత్యక్షంగా ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. ప్రభుత్వాలు మారుతున్నకొద్దీ ఏదో ఒక విధంగా సినీ పరిశ్రమపై ప్రభావం పడుతూనే ఉంది. అదే విధంగా తెలంగాణలో ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మారిన తర్వాత ఇండస్ట్రీలో ఒక పెద్ద మార్పు తీసుకురావాలని ఆయన అనుకున్నారు. అందుకే పాన్ ఇండియా చిత్రాలకు టికెట్ రేట్లు పెరగాలంటే ఆ సినిమాలో పనిచేసిన యాక్టర్లు.. ఏదో ఒక సోషల్ మెసేజ్‌ను రికార్డ్ చేసి విడుదల చేయాలని ఆయన అన్నారు. దీనిపై తాజాగా 'భారతీయుడు 2' తెలుగు ప్రెస్ మీట్‌లో హీరో సిద్ధార్థ్ స్పందించాడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కొత్త రూల్ గురించి మాట్లాడుతూ యాక్టర్లుగా మీకు సామాజిక బాధ్యత ఉందా అంటూ 'భారతీయుడు 2' ప్రెస్ మీట్‌లో కమల్ హాసన్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్‌కు ప్రశ్న ఎదురయ్యింది. ఆ ప్రశ్న నచ్చని సిద్ధార్థ్.. సీరియస్‌గా రిప్లై ఇచ్చాడు. "నా పేరు సిద్ధార్థ్. గత 20 ఏళ్లుగా నేను తెలుగు ప్రేక్షకులకు తెలుసు. మొదటిసారి ఒక తెలుగు సినిమా తరపున కండోమ్ చేతిలో పట్టుకొని ప్లీజ్ కండోమ్ వాడండి అని చెప్తూ పెద్ద బిల్‌బోర్డ్స్‌పై నా మొహం కనిపించేలా నేను ప్రభుత్వంతో సహకరించాను" అంటూ అప్పటి రోజులను గుర్తుచేసుకున్నాడు సిద్ధార్థ్. అలాంటి అవగాహనలో పాల్గొన్న మొదటి హీరో తానే అని చెప్పుకొచ్చాడు.2005 నుంచి 2011 వరకు ఎక్కడ మీకు సేఫ్ సె★ అనే బోర్డింగ్ కనిపించినా సిద్ధార్థ్ అనే వ్యక్తి చేతిలో కండోమ్ ఉండేది. అలా చేయడం నా బాధ్యత. ఒక ముఖ్యమంత్రి చెప్పారని ఆ బాధ్యత నాకు రాదు. ఒక యాక్టర్‌కు బాధ్యత ఉందా అనే ప్రశ్నకు నేను నో కామెంట్స్ అని చెప్పాలి. ఎందుకంటే అసలు ఆ ప్రశ్నే నాకు అర్థం కాలేదు. ప్రతీ యాక్టర్‌కు సామాజిక బాధ్యత ఉంటుంది. మాకు ఉన్నంత తెలివిలో మేము పనిచేస్తుంటాం. ఏ ముఖ్యమంత్రి అయినా మమ్మల్ని ఏదైనా చేయమని రిక్వెస్ట్ చేస్తే ఆ పని మేము చేస్తాం. కానీ ఏ సీఎం కూడా మాతో అలా చెప్పలేదు" అని క్లారిటీ ఇచ్చాడు సిద్ధార్థ్. అంతే కాకుండా ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వద్దని రకుల్‌ను, కమల్ హాసన్‌ను కోరాడు సిద్ధు.కొంతకాలం పాటు సినిమాలకు దూరంగా ఉన్న సిద్ధార్థ్.. మళ్లీ యాక్టివ్ అయ్యాడు. బ్యాక్ టు బ్యాక్ తెలుగు, తమిళ సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో భాగంగానే శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'భారతీయుడు 2'లో సెకండ్ హీరోగా నటించాడు. ఇప్పటికే ఎన్నో ఇబ్బందుల మధ్య షూటింగ్ పూర్తి చేసుకొని, ఎన్నోసార్లు వాయిదాలు పడిన 'భారతీయుడు 2'.. ఫైనల్ జులై 12న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యింది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మూవీ టీమ్ అంతా యాక్టివ్‌గా ప్రమోషన్స్‌లో పాల్గొంటోంది. అలా తాజాగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ప్రత్యేకంగా ప్రెస్ మీట్ కూడా జరిగింది.

## రాజుగారు.. టీటీడీ పదవి వద్దంటున్నారా....

**విజయనగరం, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే టీటీడీ ప్రక్షాళనపై ఫోకస్ పెట్టారు. సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత తన బాధ్యతలు స్వీకరించడానికి ముందు తిరుమల వెంకన్నను దర్శంచుకున్న చంద్రబాబు... టీటీడీ ప్రతిష్ట పెంచేలా తొలి అడుగు వేశారు. ఈవోను బదిలీ చేసి కొత్త ఈవోను నియమించారు. అదేసమయంలో తిరుమల పాలక మండలిని కొత్తగా నియమించాలని.. కొందరు నేతల పేర్లను పరిశీలిస్తున్నారు.టీటీడీ చైర్మన్ పదవి కోసం టీడీపీలో చాలా మంది ప్రయత్నిస్తున్నట్లు చాలా కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన సీనియర్ లీడర్.. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పేరు ప్రముఖంగా వినిపించింది. రాజకీయాల్లో క్లీన్ ఇమేజ్ ఉన్న అశోక్ గజపతిరాజు ఐతేనే తిరుమల ప్రతిష్ఠ పెరుగుతుందని... ప్రభుత్వంపైనా మంచి ఇమేజ్ ఉంటుందని భావించారట సీఎం చంద్రబాబు. కానీ, చంద్రబాబు ప్రతిపాదనకు అశోక్ తిరస్కరించినట్లు జరుగుతున్న ప్రచారమే ఆసక్తికరంగా మారింది.ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రాష్ట్ర, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న అశోక్ టీటీడీ చైర్మన్ పదవిని వద్దనుకోవడం ఏంటని రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. 1978లో రాజకీయాల్లో ప్రవేశించిన అశోక్ గజపతిరాజు.. సీఎం చంద్రబాబుతో సమకాలీన రాజకీయాలు చేశారు. అశోక్ అంటే సీఎం చంద్రబాబుకు కూడా ప్రత్యేక గౌరవం.అశోక్ కావాలంటే టీడీపీలో ఏ పదవి అయినా ఆయన ముందు వాలిపోతుంది. కానీ, పార్టీ ఇస్తామన్న పదవిని సైతం ఆయన వద్దనుకోవడమే చర్చకు తావిస్తోంది. సుమారు 45 ఏళ్ల నుంచి రాజకీయాలు చేస్తున్న అశోక్‌గజపతిరాజు ఈ సారి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ పదవిని వద్దనుకోవడానికి కూడా ఇదే కారణమా? అన్న చర్చ జరుగుతోంది.మరోవైపు విజయనగరం సంస్థానాదీసుడుగా, మాన్సస్ సంస్థల చైర్మన్‌గా ఉన్న అశోక్‌గజపతిరాజు ఉత్తరాంధ్రలో 108 దేవాలయాలకు అనువంశిక ధర్మకర్త. విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయంతోపాటు ఉత్తరాంధ్రలోని ప్రతిష్ఠాత్మక దేవాలయాలైన రామతీర్థం, సింహాచలం ఆలయాలకు అశోక్ గజపతిరాజు చైర్మన్.పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా అశోక్ ఆధ్వర్యంలోనే ఆయా ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించాల్సివుంటుంది. ఈ కారణం కూడా టీటీడీ చైర్మన్ అవకాశాన్ని వద్దనుకోవడానికి ఓ కారణంగా చెబుతున్నారు. వాస్తవానికి టీటీడీ చైర్మన్ అంటే అదో ప్రొటోకాల్ పదవి. కోట్ల రూపాయల నిధులు, హైందవ ధర్మం విస్తృతికి కృషి చేసే అవకాశం ఉంటుంది.కానీ, అశోక్ వయసు, ఇతర బాధ్యతల వల్ల ఆ పదవికి న్యాయం చేయలేనని నిర్ణయించుకున్నారట. టీటీడీ చైర్మన్‌గా ఎక్కువ కాలం తిరుమలలో ఉండాల్సివుంటుంది. వీవీఐపీలు తాకిడి ఎక్కువగా ఉండే తిరుమలలో తన ప్రొటోకాల్ కూడా అడ్డు పడకూడదనే ఉద్దేశమే అశోక్ టీటీడీ చైర్మన్ గిరీని వద్దను కోడానికి ఓ కారణంగా చెబుతున్నారు.భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రధాన న్యాయమూర్తి, ఇతర సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తిరుమలకు వచ్చినప్పుడల్లా వీవీఐపీ ఆహ్వానం వంటి కఠినమైన ప్రోటోకాల్‌ను పాటించాలి. దర్శనం కోసం చైర్మన్ వీవీఐపీలతోపాటు ఆలయంలోకి వెళ్లాలి. వారికి ప్రోటోకాల్ ప్రకారం అన్ని సౌకర్యాలు అందేలా చూడాలి. ఇవన్నీ చేయాలంటే అశోక్ గజపతి వంటి వ్యక్తులకు సరిపడని అంశంగా పరిగణిస్తున్నారు.ఎప్పుడూ రాచ ఠీవితో ఉండే అశోక్ గజపతిరాజు... నిత్యం స్వామివారి సేవతో పాటు... అటు కఠిన ప్రోటోకాల్ లో ఉండాలంటే అతని స్వభావానికి కుదరని పని. ఇవన్నీ ఆలోచించే టీటీడీ చైర్మన్ పదవిపై తనకు ఆసక్తి లేదని చెప్పారని సమాచారం. ప్రస్తుతం అశోక్ ఆరోగ్యం, వయస్సు రీత్యా.... మనశ్శాంతి, గౌరవం ఉండే పదవిని కోరుకుంటున్నారట... కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆఫర్ చేస్తే గవర్నర్‌గా పనిచేసేందుకు సిద్ధమని సంకేతాలిచ్చినట్లు చెబుతున్నారు. మరి అశోక్ ఆశిస్తున్నట్లు గవర్నర్ గిరీ వస్తుందా? లేక పార్టీ ఇంకేమైనా ఆఫర్ చేస్తుందా? అన్నది చూడాల్సిందే.

## టిడ్కో ఇళ్లకు మోక్షం



**విజయవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
గతం లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టిడ్కో ఇళ్ల విషయంలో పేద ప్రజలకు అన్యాయం చేసింది అనే వాదనలు చాలానే వినిపించాయి.ఎందుకంటె వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రవ్యాప్తంగా కొంత వరకు పూర్తి చేసిన ఇళ్ళు ఉన్నాయి.పేద ప్రజలకు ఇళ్ళు దక్కాలనేది వైసీపీ ప్రభుత్వం కలవైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సగంలో ఆగిపోయిన ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటె అయిదు ఏళ్ళ కిందటే పేదలకు ఇళ్ళు దక్కేవి.అలా పూర్తి చేస్తే ఈ క్రెడిట్ మొత్తం టిడిపి ఖాతాలోకి వెళ్ళిపోతుంది అని భావించిన వైసీపీ ఆ ఇళ్లను పూర్తి చేయలేదు.ఆగిపోయిన ఈ ఇళ్లను పూర్తి చేస్తామని పేదల దగ్గర రూ.50 వేల రూపాయలు కూడా తీసుకుందని ఆరోపణలు కూడా ఉన్నాయి.అయిదేళ్ల నుంచి పేదలు ఆ ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారుప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పూర్తి చేసే పనిలో ఉంది.వానల వలన ఆ ఇళ్ళు చాలా పాడైపోయాయి.అలాగే చాల ఇళ్ల చుట్టూ తుప్పలు వచ్చేసాయి.మళ్ళీ ఇన్ని ఏళ్ళ తర్వాత ఆ ఇళ్లను పూర్తి చేయాలంటే చాల డబ్బు అవసరం అవుతుంది.ప్రస్తుతం ఖజానాలో డబ్బులేని ప్రభుత్వం హడ్కో కి ఈ విషయం చెప్పడంతో హడ్కో రుణం ఇచ్చేందుకు సిద్ధపడిందని సమాచారం.రూ.2 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు హడ్కో అంగీకరించింది.ఈ నెలలో రుణం వచ్చిన వెంటనే మళ్ళీ ఆ ఇళ్ల నిర్మాణం మొదలు కానుంది.4 లేదా 5 నెలల్లో ఆ ఇళ్లను పూర్తి చేసి ఇవ్వనుంది ప్రభుత్వం.ఇదివరకు ఆ ఇళ్ల కోసం అప్లై చేసుకున్న వారు తమ దగ్గర ఉన్న ఎక్నాలెడ్జ్మెంట్ ను తీసి పెట్టుకొని ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చే సమయంలో అధికారుల దగ్గరకు వెళ్లి తాము ముందే అప్లై చేసుకున్నాము అని చెప్పవచ్చు.ఒకవేళ కొత్త మార్గదర్శకాలు వచ్చినట్లయితే వాటిని అనుసరించి ఇళ్ళు పొందేలా చూసుకోవాలి.

## నేతన్నలు, చేనేతల ప్రాణాలు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్

- **బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసే కుట్ర చేస్తున్న సీఎం**
- **కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆత్మహత్యలు. ఇప్పటికే 10 మంది నేతన్నల ఆత్మహత్యలు**
- **అనాలోచిత నిర్ణయాలు మాని నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల పై కక్ష గట్టి వారి ప్రాణాలు తీస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల ఆత్మహత్యలు నివారించి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించామన్నారు. 7 ఏళ్ల పాటు కొనసాగిన ఈ బతుకమ్మ చీరల ఆర్డర్ల కారణంగా రాష్ట్రంలో చేనేతలు, నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఏటా రూ. 350 కోట్ల బడ్జెట్ తో బతుకమ్మ, రంజాన్, క్రిస్ మస్ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి చీరలను పంపిణీ చేసేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేయాలని కుట్ర చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ సదుద్దేశంతో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కారణంగా పేద మహిళలకు పండుగ పూట ప్రభుత్వ కానుకగా చీర అందేదన్నారు. అదే విధంగా చేనేత కార్మికులు, నేతన్నలు అనుబంధంగా ఎంతో మంది ఉపాధి పొందే వారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ ప్రభుత్వం మీద కక్షతో నేతన్నలు, చేనేతల ఉసురు తీయవద్దని ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేసిన కారణంగా ఇప్పటికే 10 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆర్డర్లు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన ఆర్టికల్ ను ట్విట్టర్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత చర్యలు మాని వెంటనే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ, పేదల భూములను అక్రమించిన వైకాపా నేతలు
### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
రాయచోటి నియోజకవర్గంలో సుమారు రెండు వేల కోట్ల రూపాయలు పైగా విలువ చేసే ప్రభుత్వ,పేదల భూములును వైసిపి నేతలు కాజేశారని రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామంలో పెద్దరెడ్లు అని చెప్పుకొంటున్న కుటుంబాలు వంక పొరంభోకుతో పాటు జాతీయ రహదారికి అనుకొని 40 ఎకరాలు స్థలాన్ని ఆక్రమించారు. చట్టాన్ని మా చేతుల్లోకి తీసుకోవడము లేదు. ఎవరైతే రెవిన్యూ పరంగా ముఖ్య భూమిక పోషిస్తున్నారో వారికి మేము మా రాయచోటి నియోజకవర్గంలో అవినీతి భూములను వెలికి తియాలంటూ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోండి. ప్రభుత్వ భూములను, పేదల స్థలాలు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు. పేదల భూములు,ప్రభుత్వ భూములు వైసిపి కి చెందిన గ్రామ స్థాయి నుండి నియోజకవర్గం స్థాయి నాయకులు ఆక్రమించారని అఅన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను మంత్రి ఆర్డీవో రంగా స్వామి,రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తునిపై ఐజీకి ఫిర్యాదు చేసిన సుధాకర్



**గుంటూరు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన సామాన్య పౌరుడు అయిన సుధాకర్ పై తెనాలి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మరియు వారి అనుచరులు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఈ దాడికి సంబంధించి తెనాలికి చెందిన సుధాకర్ గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠికి సోమవారం ఫిర్యాదు చేశారు. తనపై దాడికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులపై దర్యాప్తు వేగవంతం చేయాలని కోరారు. స్పందించిన ఐజీ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు బాధితుడు తెలిపారు. హత్యా ప్రయత్నం సెక్షన్ జోడించాలని ఐజీని కోరినట్లు సుధాకర్ చెప్పారు.

## అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములు

**వరంగల్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
అందరికీ వరాలిచ్చి ఆదుకునే దేవుడికే సమస్య వచ్చిపడింది. అన్యాక్రాంతమవుతున్న తన భూములను రక్షించుకోలేకపోతున్నాడు. స్వయంగా ఈ భూమి నాదే అని ఆ దేవుడే దిగివచ్చి కోర్టులో సాక్ష్యం చెప్పినా న్యాయం జరగని పరిస్థితి ఏర్పడింది. కొందరు రాజకీయ భూబకాసురులు తమ పలుకుబడి ఉపయోగించి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఆలయాలకు సంబంధించిన రికార్డులను తారుమారు చేస్తూ ఇన్నాళ్లు అందినకాడికి దోచుకున్నారు. తెలంగాణలో మొత్తం దేవుడి ఆలయాలకు సంబంధించినవి 4 లక్షలకు పైగా ఎకరాలు ఉన్నట్లు అంచనా. చాలా ప్రాంతాలలో దేవుడికి సంబంధించిన స్థలాలలో కబ్జాదారులు యథేచ్ఛగా షాపింగ్ కాంప్లెక్సులు కట్టుకుని వాటిని అద్దెకు ఇస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు.వీటికి సంబంధించిన రికార్డులు కూడా స్పష్టంగా లేకపోవడం కబ్జాదారులకు వరంగా మారింది. ఈ భూములకు సంబంధించిన కోర్టు కేసులు పెండింగ్ లో ఉండిపోవడంతో సంవత్సరాలు తరబడి కబ్జాదారులు తమ పేరిట భూములు మార్చేసుకుని బయట వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. అందినకాడికి దండుకుంటున్నారు.పైగా కోర్టులో ఆ భూములకు నిజమైన హక్కుదారులు తామేనంటూ వాదిస్తున్నారు. అవన్నీ తరతరాలుగా తమ ఆధీనంలో ఉన్నాయని, నిజమైన హక్కుదారులు తామేనంటూ కోర్టులో వాదనలు చేస్తున్నారు. దీనితో ఆలయ భూముల వ్యవహారం ఎక్కడకక్కడే తేలడం లేదు.ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దేవుడి మాన్యం భూముల ఆక్రమణపై ఉక్కుపాదం మోపనుంది. దేవుడి మాన్యాలు కేవలం ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని అనుకోవడం పొరపాటు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలకు ఆస్తులు ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత ఆలయాలకు సంబంధించిన భూములు కొన్ని ఏపీలోనే ఉండిపోయాయి. మరికొన్ని ఆలయాలకు తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలోనూ భూములు ఉండటం విశేషం. అయితే ఏ ఆలయానికి ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో తెలుసుకోవడం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. దేవుడి మాన్యం భూములకు ఇకనుంచి జియో ట్యాగింగ్ చెయ్యాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. దీనిపై దేవాదాయ శాఖను ఇప్పటికే ఆదేశించింది. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి గత కొన్నాళ్లుగా దేవాదాయ శాఖ ప్రయత్నిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆలయ భూములపై క్లారిటీ రాలేదు. రికార్డుల పరంగా ఆయా భూముల సరిహద్దులు ఎవరి పొలాల ఆధీనంలో ఉన్నాయి, ఎంతెంత ఉన్నాయో తెలియడం లేదు. లంచాలు మరిగిన అప్పటి రెవెన్యూ అధికారులు రికార్డులు తమ ఇష్టారీతిలో మార్చేశారు. ఇప్పుడంటే కంప్యూటర్లలో రికార్డులు నిక్షిప్తం చేస్తున్నారు. అప్పుడు కేవలం మ్యాన్యూల్ పద్ధతిలోనే ఉండటంతో రికార్డులు మార్చేయడం కొందరు అధికారులకు చాలా సులభతరంగా మారింది.చాలా ప్రాంతాలలో రైతులు దేవుడి భూములను తమ పొలాలలోకి కలిపేసుకుని వాటికి ఉన్న సరిహద్దులను తొలగించి వ్యవసాయం చేసుకుంటున్నారు. పైగా వాటికి పక్కాగా పట్టాదారు పాస్ బుక్కులు కూడా క్రియేట్ చేసుకోవడంతో దేవాదాయ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. సంవత్సరాలకు తరబడి వీటిపై కేసులు కొనసాగుతుండటంతో ఇప్పుడు దేవాదాయ అధికారులు సంబంధిత రైతులకు నష్టపరిహారం ఇచ్చి స్వాధీనం చేసుకుందామా ? లేక కోర్టు తీర్పు వచ్చేవరకూ ఆగుదామా అనే మీమాంసలో ఉన్నారు. అనేక ప్రాంతాలలో ఆలయాలకు అపరిమిత ఆస్తులు ఉన్నా..కనీసం దేవుడికి ధూపదీప నైవేద్యాలకు సైతం నోచుకోని దీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

## దుర్గమ్మను దర్శించుకున్న తెలంగాణ మంత్రులు



**విజయవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజు తదితరులు మంగళవారం నాడు విజయవాడ కనుకదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు.వారికి కనుకదుర్గ ఆలయం వద్ద ఆలయ ఈవో మరియు జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు . ఆలయంలో ఆలయ అర్చకులు మల్లయ్య శాస్త్రి, మరియు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి గర్భగుడిలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం విలసిల్లాలని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. భట్టి విక్రమార్క స్పీచ్ మాట్లాడుతూ ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సమగ్ర అభివృద్ధి చేయడానికి అమ్మవారు ఆశీర్వదించాలని వేడుకున్నాను. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండే విధంగా అమ్మవారి దీవించాలని కోరాను. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని కనుకదుర్గ అమ్మవారిని వేడుకున్నానని వెల్లడించారు.

## పిల్లలమర్రి వృక్షానికి తలమానికం

**మహబూబ్ నగర్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
ఆ మహా వృక్షానికి ఎంతోపేరు ఉంది. విశ్వంలోనే విశాల వృక్షంగా పేరు సంపాదించుకుంది. 7 దశాబ్దాల చరిత్ర కలిగిన ఆ చెట్టు ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద వృక్షంగా చెప్పుకుంటారు.పాలమూరు పర్యాటకానికే తలమానికంగా చెప్పుకునే ఆ వృక్షమే పిల్లల మర్రి. మహబూబ్ నగర్ జిల్లా లో దాదాపు మూడున్నర ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది ఈ పిల్లల మర్రి. అయితే నాలుగేళ్ల క్రితం పిల్లల మర్రికి చెందిన ఓ శాఖ చెట్టునుండి విడిపడి నేలకొరిగింది. అప్పటినుంచి పర్యాటకులు చాలా దూరం నుంచే ఈ చెట్టును చూసి వెళ్లవలసి వచ్చింది.నాలుగేళ్లకు ముందు దాకా వైభవోపేతంగా నిలచిన ఈ మహావృక్షానికి తెగులు సోకింది. పైగా చెట్టు కాండానికి చెదలు కూడా వచ్చి చేరాయి. దీనితో పిల్లల మర్రి శాఖల కొమ్మలు, ఆకులు బాగా దెబ్బతిన్నాయి. చూపులకు పచ్చని పందిరిగా కనిపించే ఈ చెట్టు అలా తయారవడంతో పర్యాటక ప్రేమికులు బాధపడ్డారు. ఇక ఈ చెట్టు ఇలాగే చరిత్రలో కలిసిపోవాల్సిందేనా అనుకున్నారు. మళ్లీ ఇప్పుడు సరికొత్త చిగుళ్లతో రెట్టింపు ఉత్సాహంతో చూపరులను తనవైపునకు తిప్పుకుంటోంది పిల్లల మర్రి. మళ్లీ పర్యాటకుల సందడి మొదలయింది.రోజురోజుకూ హరించుకుపోతున్న పిల్లలమర్రికి ఎలాగైనా పూర్వ వైభవం తేవాలని స్థానిక జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రాస్ పూనుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ చేసిన కృషి ఫలితంగా పిల్లల మర్రి మళ్లీ తన పూర్వ కళను సంతరించుకుంది. తక్షణమే అటవీ శాఖ అధికారులను పిలిపించుకుని వారి సలహాలు, సూచనలతో పిల్లల మర్రిని కాపాడుకునే ప్రయత్నాలు చేశారు. క్లోరోపెరిపాస్ లిక్విడ్ ను సెలైన్ బాటిళ్లలో నింపారు. ఎక్కడెక్కడ ఊడలకు చెదలు పట్టిందో ఆ ప్రాంతంలో సెలైన్ ద్వారా ద్రావకాన్ని పంపించారు. అలాగే చెట్టు మొదళ్లలో కూడా సేంద్రీయ ఎరువులతో కలిపిన మట్టిని పోశారు. రసాయనాలు కలవని, సహజసిద్ధంగా తయారయిన ద్రావకాలను చెట్టు సంరక్షణకు ఉపయోగించారు. ఎట్టకేలకు వారి కృషి ఫలించింది. మళ్లీ పిల్లల మర్రి చిగుళ్లు తొడగటం ఆరంభించింది. కలెక్టర్ రొనాల్డ్ రాస్ ను ప్రత్యేకంగా అందరూ అభినందిస్తున్నారు. ఇలాంటి కలెక్టర్ జిల్లాకు ఒక్కరైనా ఉన్నా చాలు ప్రతి జిల్లా హరితవనంగా మారుతుందని అంటున్నారు వృక్ష ప్రేమికులు.నాలుగేళ్లుగా దూరం నుంచే చూసి సరిపెట్టుకుంటున్నపర్యాటకులకు జిల్లా అటవీ శాఖ అధికారులు ఓ ప్రకటన చేశారు. ఇకపై పర్యాటకులు పిల్లల మర్రిని దగ్గరగా సందర్శించవచ్చని. కాకపోతే చెట్టు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఎవరూ కూడా చెట్టును చేతితో తాకకూడదని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. చెట్టు నీడన అత్యంత సమీపంలో దూరం నుండి పిల్లల మర్రిని చూస్తూ ప్రస్తుతం పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు.

## ఓయూలో విద్యార్థుల అరెస్టు

**హైదరాబాద్, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**
మంగళవారం రాత్రి నుండి ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన కొనసాగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వారిని అరెస్టు చేసారు. ఓయూ ల్యాండ్ స్కేప్ గార్డెన్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. డీఎస్సీ ని వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని అభ్యర్థుల డిమాండ్. నిరుద్యోగుల ఓట్ల తో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను నేడు పట్టించుకోకపోవడం విచారకరమని నినాదాలు చేసారు. ఈ నేపథ్యంలో ఓయూ లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

# ఢిల్లీ కేంద్రంగా జగన్ ప్లాన్

**విజయవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**



అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయంపై సస్పెన్స్ నెలకొంది. ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన ఆయన మళ్లీ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇప్పటి వరకూ వైసీపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని కూడా నిర్వహించలేదు. వైసీపీ ఎల్పీ నేతగా ఆయన అధికారికంగా ఎన్నిక కాలేదు. ప్రతిపక్ష నేత హోదాను స్పీకర్ ఇస్తే ఆయన అసెంబ్లీకి వద్దామనుకుంటన్నారని లేకపోతే లేదని గతంలో విడుదల చేసిన లేఖ ద్వారా రాజకీయవర్గాలు ఓ అంచనాకు వచ్చాయి.ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్లాన్ బీ అమలు చేస్తున్నారని వైసీపీ వర్గాలు అంటున్నారు. ప్రతిపక్ష నేత హోదా లేకుండా అసెంబ్లీలో పెద్దగా సంఖ్యాబలం లేకుండా అవమానాలకు గరవడం తప్ప ప్రయోజనం ఏమీ ఉండదని ప్రస్తుత పరిస్థితుల్లో ఢిల్లీలో రాజకీయం చేయాలని ఆయన అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. అందుకే ఎంపీగా వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. రాజ్యసభ సభ్యుల ఎవరైనా జగన్ కోసం రాజీనామా చేసినా ప్రయోజనం ఉండదు. ఉపఎన్నిక వస్తే టీడీపీనే ఆ స్థానం గెల్చుకుంటుంది. అందుకే జగన్ ఎంపీగా వెళ్లాలంటే ఖచ్చితంగా లోక్ సభకే ఎన్నిక కావాలి. ఇప్పుడు ఉపఎన్నికలు రావాలంటే వైసీపీకి ఉన్న నాలుగు సీట్లలో ఒకరు రాజీనామా చేయాలి. రెండు రిజర్వుడు సీట్ల నుంచి గెలిచిన ఎంపీ సీట్లు ఉన్నాయి కాబట్టి.. కడప, రాజంపేట సీట్లలో ఎవరైనా రాజీనామా చేస్తే జగన్ పోటీ చేసే అవకాశం ఉంది. కడప నుంచి అవినాష్ రెడ్డితోనే రాజీనామా చేయించి..తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి రెండింటికీ ఒకే సారి ఉపఎన్నికలు వచ్చేలా చేయాలని జగన్ అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి జగన్ బయటకు వచ్చిన తర్వాత అలా ఉపఎన్నికలు వచ్చాయి. అప్పుడు రికార్డు మెజారిటీలతో గెలిచారు. ఇప్పుడు మరోసారి గెలవ వచ్చని జగన్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా మూడు నెలల తర్వాత అయినా ఇదే వ్యూహాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. పులివెందులలో ఎమ్మెల్యేగా అవినాష్ రెడ్డిని కాకుండా తల్లి విజయలక్ష్మి ని నిలబెట్టాలని.. అంతే కాక పార్టీ గౌరవాధ్యక్షురాలిగా కూడా నియమించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. దీనిపై ప్రాథమిక స్థాయిలో చర్చలు పూర్తి చేశారని.. ప్లాన్ బీ అమలుకు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని వైసీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ప్రస్తుతం అలాంటి చర్చలేమీ జరగడం లేదని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపక్ష నేత హోదా లేకపోయినా జనం కోసం జగన్ ఎదురునిలబడతారని ఇప్పటికే ప్రకటించారని అంటున్నారు. ఏదైనా ప్రజలకు మేలు చేసేలా సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

# ఉచిత ఇసుక రియల్ వ్యాపారులకేనా !

**విజయవాడ, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని గాడిన పెట్టే చర్యల్లో భాగంగా ప్రారంభించిన ఉచిత ఇసుక ప్రయోజనాలు ఎవరికి దక్కుతాయనే అనుమానాలు కలుగుతున్నాయి. జూలై 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న 40లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను ఉచితంగా తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తోంది. నామ మాత్రపు ధరలతో రాష్ట్ర వ్యాప్తంగా స్టాక్ పాయింట్ల నుంచి సీనరేజి ఛార్జీలు చెల్లించి పొందొచ్చు. ఒక్కొక్కరు రోజుకు 20టన్నుల ఇసుకను తీసుకోడానికి ప్రభుత్వం అనుమతిస్తోంది. ప్రస్తుతం ఏపీలో టన్ను ఇసుక ధర రిటైల్ మార్కెట్‌లో పదివేల ధర పలుకుతోంది. ప్రభుత్వం తాజా నిర్ణయంతో ఒక్కొక్కరు సొంత అవసరాల కోసం రోజుకు 20టన్నుల ఇసుక తీసుకెళ్లడానికి అనుమతించారు. ఇసుకను ఎవరికి వారే తరలించుకెళ్లాలని, నిర్ణీత ఛార్జీలను మాత్రమే ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని వరుస క్రమంలో ఇసుకను కేటాయిస్తామని ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ప్రభుత్వ తాజా నిర్ణయం రియల్టర్లు, బడా బిల్డర్లకు మాత్రమే ప్రయోజనం కల్పిస్తుంది. సొంతంగా వాహనాలను సమకూర్చుకోగలిగిన వారికే ఇసుక దక్కుతుంది. సామాన్యులు, సొంతింటి నిర్మాణాలు చేసే వారికి వాహనాల లభ్యత కరువై పోతుంది.ఒక్కొక్కరికి 20టన్నులు రోజుకు కేటాయిస్తే ఆ ఇసుక కొద్ది రోజుల్లోనే పక్కదారి పట్టే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. 20టన్నుల ఇసుకను ఒక్కొక్కరికి 20ట్రాక్టర్లకు సమానమైన ఇసుక రోజుకు అందించడమే అవుతుంది. అంటే ఉచిత ఇసుక అందుబాటులోకి రాకముందు రూ.10వేల రుపాయల ఖరీదు చేసే 20ట్రాక్టర్లకు సమానమైన ఇసుక పొందడానికి వీలు కలుగుతుంది.నగరాల్లో పగటి సమయంలో టిప్పర్లను ప్రస్తుత నిబంధనలు అనుమతించవు. కార్పొరేషన్లలో రాత్రి పదిన్నర నుంచి ఉదయం ఐదు లోపు మాత్రమే భారీ వాహనాలను అనుమతిస్తారు. పట్టణాల్లో ఉండే ఇరుకు రోడ్లలో భారీ టిప్పర్లు తిరిగే అవకాశం కూడా ఉండదు. ఫలితంగా ట్రాక్టర్ల మీదే ఆధారపడాల్సి ఉంటుంది.ఉచిత ఇసుకను ఎవరైనా పొందేందుకు వీలుగా అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అందుకు అవసరమైన కార్యాచరణపై ఎలాంటి స్పష్టత లేదు. వాహనాలను ఎవరికి వారే సమకూర్చుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. ఫలితంగా దళారీ వ్యవస్థలపై ఆధారపడాల్సిన పరిస్థితుల్ని ప్రభుత్వమే కల్పిస్తోంది. రవాణా ఛార్జీలను నిర్ణయించకుండా, స్టాక్ పాయింట్ల నుంచి సామాన్య ప్రజలు ఇసుకను బుక్ చేసుకోవడానికి, నిర్మాణ ప్రాంతానికి తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయకుండా ఇసుక సిండికేట్లకు పరోక్షంగా సహకరించేలా నిబంధనలు రూపొందించారు.ఇసుక రవాణా వాహనాలను ఎవరికి వారే సమకూర్చుకోవాలనే నిబంధనతో పరిస్థితిలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. ఇసుకను ఉచితమే అయినా, దానిపై అదనపు భారాలు,చెల్లింపుల వల్ల పాత ధరలకే విక్రయిస్తారని బిల్డింగ్ మెటిరియల్ విక్రయదారులు చెబుతున్నారు. ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరిస్తుందో, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిపోయిందో కానీ నిర్మాణ రంగానికి ఊతమివ్వాలనే ఆశయం పక్కదారి పెట్టే ప్రమాదం మాత్రం ఖచ్చితంగా ఉంది. 2014-19 మధ్య ఉచిత ఇసుకను అమలు చేసిన సమయంలో కూడా ఇలాంటి సమస్యలే ఉత్పన్నం అయ్యాయి. ఇసుక రీచ్‌లను ప్రాంతాల వారీగా అధికార పార్టీ నాయకులు గుప్పెట్లో పెట్టుకుని పెత్తనం చెలాయించారు.

**ఇలా చేస్తే మేలు...**

ప్రస్తుతం ఇసుక విక్రయాల్లో ఉన్న లోపాలను సవరించాలి. ఉచిత ఇసుక ఇవ్వడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు నేరుగా ప్రజలకే అందేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆన్‌లైన్‌లో విక్రయించే ఇసుకను నేరుగా ఎవరైనా ఆంక్షలు లేకుండా బుక్ చేసుకునే సదుపాయం కల్పించాలి. రవాణా ఛార్జీలను ప్రభుత్వమే నిర్ణయించాలి. స్టాక్ పాయింట్ లేదా రీచ్ నుంచి ఎంత దూరానికి ఎంత చెల్లించాలనే ధరను పట్టణాలు, మునిసిపాలిటీలు, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల వారీగా ధరలను నిర్ణయించాలి. ఇసుక బుక్ చేసుకున్న తర్వాత గరిష్టంగా 24 గంటల్లోగా డెలివరీ జరిగేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇసుక తరలింపులో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నియంత్రించాలి. ఇసుకను అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసిన వారిపై కఠిన చర్యలు, జరిమానాలు విధించడంతో పాటు వాటిని సక్రమంగా పాటించాలి. పట్టణాలు, కార్పొరేషన్లకు సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాల్లో స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయడం ద్వారా రవాణా భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఆన్‌లైన్‌లో ఇసుకను పొందే వ్యవస్థ మీద పక్కాగా నిఘా ఉంచాలి. ఎవరైనా స్వేచ్ఛగా ఇసుకను పొందే అవకాశం కల్పిస్తూనే దానిని దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారనే నిబంధనను బుకింగ్ సమయంలోనే స్పష్టం చేయాలి. స్టాక్ పాయింట్లలో గుత్తాధిపత్యం లేకుండా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద పోలీసుల ఆధ్వర్యంలో నడిపే ప్రీపెయిడ్ ఆటో వ్యవస్థల తరహాలో టోకెన్ డెలివరీ మెకానిజం ఏర్పాటు చేయాలి. దూరాన్ని బట్టి ఇసుక రవాణా ఛార్జీలను నిర్ణయించే అధికారం ప్రభుత్వమే తీసుకోవాలి. ఇసుక రవాణా ద్వారా దళారులు లబ్ధి పొందకుండా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మార్గంగా ఉపయోగిస్తే ఎక్కువ మందికి లబ్ధి కలుగుతుంది.

# ఎన్టీటీపీఎస్ లో ప్రమాదం.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**ఇబ్రహీంపట్నం, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్టీటీపీఎస్ ఐదో దశ ప్లాంట్ లో సోమవారం అర్ధరాత్రి ప్రమాదం జరిగింది. బాయిలర్ ఆగిపోవడంతో కార్మికులు మరమ్మతులు ప్రారంభించారు. అకస్మాత్తుగా డోర్ లు ఓపెన్ అయి వేడి యాష్, మంటలు బయటకు వచ్చాయి. ఆ సెగలతో ఒక ఉద్యోగి, కాంట్రాక్టు కార్మికుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని అధికారులు చికిత్స నిమిత్తం గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారిద్దరూ 40 శాతానికి పైగా గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఐదో దశ ప్లాంట్ లో భద్రతా వైఫల్యంపై ఉద్యోగ, కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# జగనన్న కాలనీల్లోనూ.. అవకతవకలే

- జగనన్న ఇళ్ల కేటాయింపులో అక్రమాలు
- అంతా వైసీపీ వారికే చెల్లించారనే ఆరోపణ
- కాంట్రాక్టర్లకు దోచిపెట్టిన వైసీపీ ప్రభుత్వం
- టెండర్ ప్రక్రియలో ఎలాంటి ఒప్పందం లేని వైనం
- సింహభాగం ఇళ్లు గోడలకే పరిమితం
- మూడో వంతు పునాదుల వరకే నిర్మాణాలు
- ఫిర్యాదులందుకున్న సీఎం చంద్రబాబు
- విచారణ జరిపిస్తామని సానుకూల స్పందన





**కడప, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**

పులివెందులలో పేదల కోసం వేలాది ఇళ్లతో పెద్ద కాలనీ నిర్మిస్తున్నామని కలర్ ఇచ్చారు వైసీపీ నేతలు .. అయితే ఆ కాలనీలో స్థలాల కేటాయింపు దగ్గర నుంచి ఇళ్ల మంజూరు, గుత్తేదారుల ఎంపిక, బిల్లుల చెల్లింపు వరకు అన్నీ అక్రమాలే వెలుగుచూస్తున్నాయి. అక్కడ ఇల్లు కేటాయించిన లబ్ధిదారుల్లో అంతా వైసీపీ వారే.. తన సొంత ఇలాకాలో పార్టీ వారికి అక్రమంగా అంత మేలు చేయాలని చూసిన జగన్.. మూడేళ్లలో ఒక్క ఇంటి నిర్మాణాన్ని కూడా పూర్తి చేయించలేకపోయారు. కాంట్రాక్టర్లకు మాత్రం వందల కోట్లు దోచిపెట్టారు. దానిపై ఎన్డీయే ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయంట.పులివెందులలో జగనన్న మెగా లే అవుట్లో వైసీపీ ప్రభుత్వ హయాంలో 8,400 ఇళ్లను మంజూరు చేసి అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేశారని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడికి ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నకిలీ లబ్ధిదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదుపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లున్నా వందలాది మందికి సంబంధించి ఆదారాలు వివరాలు లేకపోవడం పలు అనుమానాలకు తావి స్తోంది. ఇళ్ల నిర్మాణం పునాదులకే పరిమితం కాగా, సిమెంటు రహదారులతో పాటు భూగర్భ మురుగునీటి వ్యవస్థ, విద్యుత్తు సౌకర్యం కల్పించారు. ఈ పనులన్నీ తమ పార్టీ కాంట్రాక్టర్లకు దోచి పెట్టడానికే ముందస్తుగా చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగనన్న కాలనీ పేరుతో కడప జిల్లాలోనే అతిపెద్ద కుంభకోణం జరిగిందంటున్నారు.పులివెందుల పురపాలక పరిధిలోని ఏపీఐఐసీ. భూముల్లో 6,739 ఇళ్లు మంజూరు చేయగా, చాలా వరకు పునాదులు కూడా వేయలేదు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. రాక్రీట్ సంస్థ అత్యధిక ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. సింహభాగం ఇళ్లు గోడల వరకే పరిమితం కాగా.. మూడోవంతు పునాదుల వరకే నిర్మాణాలు జరిగాయి. మూడేళ్ల కాలంలో ఒక్క ఇంటిని సైతం పూర్తి చేయకపోగా.. బిల్లులు మాత్రం వందల కోట్లలో చెల్లించారు. నిర్మాణాల పరిమాణం కంటే అధి కంగా గుత్తేదారులకు బిల్లులు చెల్లించినట్లు తెలుస్తోంది. టెండరు ప్రక్రియ, ఎలాంటి ఒప్పందం లేకుండా పనులు మొదలుపెట్టారు.చరిత్రలో విధంగా గుత్తేదారు ఖాతాకు నేరుగా బిల్లులు చెల్లించే విధంగా ఉన్నత స్థాయిలో ఓ ప్రైవేటు బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేసుకున్నారు. గతంలో పునాదులు వరకు నిర్మాణానికి 53 వేలు వరకు బిల్లులు చెల్లిస్తుండగా గుత్తేదారులకు లబ్ధి కలిగేలా 70 వేలకు పెంచారు. దీంతో చాలా మంది పునాదుల వరకు నిర్మాణాలు చేపట్టి బిల్లులు తీసుకుని వెళ్లిపోయారు. కాంట్రాక్టర్లు దాదాపు 85 కోట్ల వరకు బిల్లులు చెల్లించగా. మౌలిక సదుపాయాల కింద చేప ట్టిన నిర్మాణాలకు మరో 100 కోట్లు వరకు వెచ్చించారు. దాదాపు 200 కోట్లు మేర వెచ్చించినా నిర్మా ణాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి.మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి చెందిన రాక్రీట్ సంస్థ 4,937 ఇళ్ల నిర్మాణాన్ని తల పెట్టగా, ఇప్పటికి ఒక్క ఇల్లు కూడా పులివెందుల జగనన్న మెగా లేఅవుట్‌లో నిర్మాణం పూర్తి చేయలేదు. బిల్లులు మాత్రం నిర్మాణం కంటే అధిక మొత్తంలో పొందారు. మరి ఈ అవినీతి సామ్రాట్లపై సర్కారు ఎలా కొరడా ఝులిపిస్తుందో చూడాలి.

# ఏపీలో కాంగ్రెస్ వైఎస్సార్ అస్త్రం



**గుంటూరు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్ఆర్ 75వ జయంతి సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. అటు ఏపీలో మాజీ సీఎం వైఎస్ జగన్ తన తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా తల్లి విజయమ్మతో కలిసి నివాళి అర్పించారు. ఆమెతో పాటు కాంగ్రెస్ సీనియర్ లీడర్లు కూడా పాల్గొన్నారు. ఇక తెలంగాణలోనూ వైఎస్ఆర్ 75వ జయంతి సంబరాలు ఘనంగా, అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో నిర్వహించడమే కాకుండా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆహ్వానం అందడంతో వారు హాజరయ్యారు. అలాగే కర్ణాటక నుంచి ముఖ్యమంత్రి సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఎలాగైనా ఏపీలో కాంగ్రెస్ పార్టీకు పూర్వవైభవం తీసుకువచ్చి సౌత్ ఇండియాలో అటు ఏపీ, తెలంగాణ, కర్ణాటకల్లో పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తోంది కాంగ్రెస్ అధిష్టానం.దీనిని ఊతం ఇచ్చేలా కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో సంచలన ట్వీట్ చేశారు. తనకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను వైఎస్ షర్మిల నెరవేర్చగలరని ధీమాను వ్యక్తం చేశారు. అదే క్రమంలో సోనియా గాంధీ కూడా వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తలుచుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అలాంటి పటిష్టమైన నాయకత్వ లక్షణాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ షర్మిల అయితేనే ఏపీలో రాణించగలరని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఈ కీలక భేటీకి వేదికైంది ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలోని మంగళగిరి. ఇప్పటికే దేశంలో ఎన్డీయే సర్కార్ కొలువు దీరినప్పటికీ ఇండియా కూటమి కూడా ధీటైన సీట్లతో గట్టిపోటీ ఇచ్చింది. మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది కాంగ్రెస్. దేశంలో ప్రతిపక్షపాత్రను పోషిస్తోంది.ఇక ఏపీ విషయానికి వస్తే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నడూ లేని విధంగా ఎవరూ కనీవిని ఎరుగని రీతిలో బంపర్ మెజార్టీ సాధించింది. అటు మొన్నటి వరకూ అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసింది. దీంతో అసెంబ్లీలో ప్రజల తరఫున బలమైన స్వరం వినిపించేందుకు అవకాశం కూడా లేదని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. ఇలాంటి తరుణంలో ఏపీలో కాంగ్రెస్ ప్రత్యమ్నాయం అని చెప్పుకునేందుకు సరైన అవకాశం వచ్చిందని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. అందులో భాగంగానే ఈ కీలక భేటీ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ప్రజల్లో ఉంటూ, బలమైన క్యాడర్ ను తయారు చేసుకుంటూ 2029 ఎన్నికలే లక్ష్యంగా పావులు కదుపుతోంది కాంగ్రెస్. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అగ్రనేతలందరూ వైఎస్ షర్మిలకు మద్దతుగా ఉన్నారని తెలపడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చర్చించుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు.ఎలాగైనా వచ్చే ఐదేళ్లలోపూ పార్టీని, క్యాడర్ ను పుంజుకునేలా చేసి ధీటైన నేతలను ఎంపిక చేసుకుని భవిష్యత్తు కార్యాచరణను సిద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేవీపీ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలు చేరేందుకు సిద్దంగా ఉన్నట్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక కాంగ్రెస్ ప్రత్యమ్నాయంగా మారితే వైఎస్ఆర్ ఓటు బ్యాంకు వైసీపీ నుంచి కాంగ్రెస్ లోని షర్మిల వైపుకు తిరిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం. దానికి అనుగుణంగానే పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం ఉన్న కూటమి ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ముందుకు సాగితే ఎలాంటి ఇబ్బందికర పరిస్థితి తలెత్తదు. అది ఏ మాత్రం అసంతృప్తి ప్రజల్లో కనబరిచినా.. కాంగ్రెస్ పుంజుకునే అవకాశం ఉంది. అప్పుడు ప్రత్యమ్నాయంగా కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ రెండు పార్టీలు బలంగా మారే అవకాశం కనిపిస్తోందని చెబుతున్నారు రాజకీయ పరిశీలకులు. ఏపీలో జరిగే ఈ కీలక సమావేశం ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# నామినేటుడ్ పోస్టుల కోసం స్ట్రాటజీ

**నెల్లూరు, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో నామినేటెడ్ పోస్టులపై ముఖ్యనేతలు ఫోకస్ పెట్టారు. తమకు మంత్రి పదవులు రాకపోయినా తమ ఫ్యామిలీ మెంబర్స్ లేదా అనుచరులకు కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను ఇప్పించుకోవాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అన్ని జిల్లాల నుంచి టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీలైనంత త్వరగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో కార్యకర్తల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇప్పటికే చాలామంది కార్యకర్తల నుంచి సమాచారాన్ని తీసుకున్నారు. జిల్లాల్లోని ముఖ్యనేతలు తమ వారసులకు పదవులను ఇప్పించుకోవాలని ఆరాటపడుతున్నారు. మరికొందరు నమ్మినబంటులుగా ఉన్న అనుచరుల కోసం మంతనాలు మొదలుపెట్టారు.సీఎం చంద్రబాబు ఆలోచన ఈసారి మరోలా ఉందని నేతలు చెబుతున్నారు. గతంలో ఉన్న నేతలు ఇప్పుడున్నారని, కొత్త లీడర్‌షిప్‌ను బిల్డ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలో యువకులపై ఫోకస్ పెట్టారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం నుంచి ఇబ్బందిపడిన నేతలపై ఆరా తీస్తున్నారు. పార్టీ కోసం పోరాటం చేసినవారిని, దిగువస్థాయి కార్యకర్తలతో అనుసంధానమైన వారి కోసం సమాచారాన్ని రప్పించు కున్నారట. ఈ నేపథ్యంలో చాలామంది నేతలు మంత్రి నారా లోకేష్‌తో మంతనాలు సాగిస్తున్నట్లు ఇన్‌సైడ్ సమాచారం.చాలామంది నేతలు ఫీల్డ్‌లోకి వెళ్లకుండా కేవలం పేపర్‌లో ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే ఈసారి ఫీల్డ్‌లో ఉన్న యువనేతలకు అవకాశం ఇవ్వాలన్నది అధినేత ఆలోచనగా చెబుతున్నారు. పేపర్‌కి పరిమితమైన నేతలకు జిల్లాలో పదవులను అప్పగించాలని భావిస్తున్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. చంద్రబాబు తన కేబినెట్‌లోకి కొత్తగా మంత్రులు తీసుకున్న ట్టుగానే ఈసారి నామినేటెడ్ పోస్టులకు యువకులు, ఫీల్డ్ నేతలను తీసుకోవాలనే ఆలోచనగా చెబుతున్నాయి పార్టీ వర్గాలు.గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కో కులానికి ఒక్కో ఛైర్మన్ పదవి ఇచ్చేశారు. ఆయా నేతలకు పదవులు తప్పితే .. కనీసం ఐదేళ్లలో వారి ఆఫీసు ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈసారి అలాకాకుండా కేవలం 50 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులకు మాత్రమే పరిమితం చేయాలన్నది టీడీపీ ఆలోచనగా తెలుస్తోంది.

# కలిసి రాని కాలంమార్గని భరత్...

**రాజమండ్రి, జూలై 9 (పీపుల్స్ మోటివేషన్) :**

ఒకప్పుడు ఆయన ఏపీ మాజీ సీఎం జగన్ కు కుడిభుజం. చిన్న వయసులోనే రాజకీయాల లోకి వచ్చి వైఎస్ఆర్ సీపీ తరఫున ఎంపీగా గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టారు. రాజకీయ అరంగేట్రమే భారీ మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టించడం విశేషం. అయితే ఈ సారి అదే పార్టీనుంచి రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. ఆయనే మార్గాని భరత్ రామ్. పలు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ జనంలో మంచి పేరే సంపాదించుకున్నారు. అంతేకాదు అప్పట్లో వైఎస్ జగన్ పాదయాత్రకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించి జగన్ కు అండగా నిలిచారు.భరత్ పై నమ్మకంతో జగన్ ఆయనను వైఎస్ఆర్ సీపీ పార్లమెంటరీ ప్రతినిధిగా నియమించారు. కరోనా సమయంలోనూ భరత్ ప్రజల మధ్యే ఉంటూ పలు సేవలు అందించి ప్రశంసలు పొందారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు ఇటీవల హైదరాబాద్ లో భేటీ అయిన విషయం విదితమే. వారి భేటీపై భరత్ విమర్శలు గుప్పించారు. పలు సందేహాలు కూడా వ్యక్తం చేశారు. అసలు విభజన సమస్యలు గాలికి వదిలేసి పనికిరాని అంశాలపై చర్చించారని మండిపడ్డారు. పైగా పరిష్కరించవలసిన తక్షణ సమస్యలపై చర్చించకుండా వదిలేశారని అన్నారు.కేంద్రం నుంచి ఏ ఒక్క ప్రతినిధి లేకుండా కేవలం వీరిరువురే చర్చించడం శోచనీయం అన్నారు. కేంద్రం తరఫున ఎవరినైనా మధ్యవర్తిగా పిలిపించుకుంటే బాగుండేదని అన్నారు. అవన్నీ బాగానే ఉంది గానీ హఠాత్తుగా జనసేనాని పవన్ కళ్యాణ్ పై మార్గాని భరత్ తెగ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ భేటీకి పవన్ కళ్యాణ్ ను ఆహ్వానించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జనసేనాని కృషితోనే ఏపీలో కూటమి చెలిమికి బీజం పడిందని..నాడు పవన్ పూనుకోకపోతే టీడీపీకి , బీజేపీకి మెజారిటీ స్థానాలు వచ్చేవా అంటూ పవన్ కళ్యాణ్ ను ఏకంగా ఆకాశంలోకి ఎత్తేస్తున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేశారు. జగన్ కు పవన్ కు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ద్వేషించుకున్నారు. అలాంటిది ఇప్పుడు భరత్ జనసేనానిపై కురిపిస్తున్న ప్రేమ వెనుక రాజకీయ కోణం ఏదైనా ఉందా అని అందరూ అనుకుంటున్నారు. పైగా త్వరలో భరత్ జనసేన కండువా మార్చుకోనున్నారని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే భరత్ తండ్రి ఒకప్పుడు ప్రజారాజ్యం పార్టీలో ఉండేవారు. చిరంజీవి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ను ప్రసన్నం చేసుకుని జనసేన పార్టీలో చేరి మళ్లీ జనానికి చేరువవుదామని భావిస్తున్నారు భరత్ అని రాజకీయ విమర్శకులు, నెటిజన్లు ట్రోలింగ్ చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఓ ముసలి నక్క అంటూ..హరీష్ శకర్ వార్నింగ్



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా పెట్టిన పోస్ట్ సంచలనం రేపుతోంది.హరీశ్ శంకర్ తన సినిమా అప్‌డేట్‌లను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడంతో పాటు అభిమానులకు రిప్లయ్ ఇస్తూ వారికి ఎప్పుడూ టచ్‌లో ఉంటారు. అయితే,కొన్నిసార్లు ట్వీట్స్ వార్ కూడా జరుగుతూ ఉంటుంది. ఇపుడు అలాంటి స్ట్రాంగ్ వార్నింగ్ ఒకటి ట్విట్టర్ చీద్వారా షేర్ చేశారు. వివరాల్లోకి వెళితే..ప్రస్తుతం డైరెక్టర్ హరీష్ శంకర్ రెండు సినిమాలను తెరకెక్కిస్తూ బిజీగా ఉన్నారు.అందులో ఒకటి ఉస్తాద్ భగత్ సింగ్ కాగా మరొకటి రవి తేజతో మిస్టర్ బచ్చన్.ఈ నేపథ్యంలోనే మొన్నటికి మొన్న ఉస్తాద్ భగత్ సింగ్ ఆగిపోతుం దంటూ ఓ నెటిజన్ నుంచి కామెంట్స్ వినపడగా గట్టి వార్నింగ్ తో ఇచ్చిపడేశాడు. ఇక తాజాగా మిస్టర్ బచ్చన్ మీద గత కొన్ని రోజులుగా పలు కామెంట్స్ వినిపిస్తున్నాయి.ఎందుకంటే, ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకుని వచ్చే నెల ఆగష్టు 15న రిలీజ్ కు రెడీ అవుతుంది. దీంతో ఈ సినిమాకి సంబంధించి గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు ఊపందుకుంటున్నాయి. కొంత మంది జర్నలిస్టులు కూడా ఈ సినిమాకి సంబంధించిన లీకులు ఇస్తు వస్తున్నారు.అయితే సినీ సర్కిల్ లో వినిపిస్తున్న గుసగుసల మేరకు..ఒక సదరు జర్నలిస్ట్ గురించి డైరెక్టర్ హరీష్ శంకర్ తాజాగా చేసిన ట్వీట్..ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. 'రిలీజ్ దగ్గర పడుతుంది కదా, ఏం పోస్ట్ చేసిన భయపడి తగ్గుతాడు అని ఒక ముసలి నక్క మళ్ళీ మొదలు పెడుతోంది. దయచేసి అలాంటి అపోహలు పెట్టుకోవద్దని మనవి..నా జోలికొస్తే రేపు రిలీజ్ అయినా వదలను'అంటూ హరీష్ శంకర్ వార్నింగ్ ఇచ్చారు. అయితే,ఎవరిపై ఇంతటి కామెంట్స్ చేశాడనేది క్లారిటీ రావాల్సి ఉంది.



# ట్రగ్స్‌కు వ్యతిరేకంగా వీడియో

## భారతీయుడు బృందానికి సిఎం రేవంత్ అభినందనలు

భారతీయుడు2' చిత్ర బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ ,సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో సీక్వెల్‌గా తెరకెక్కిన భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు2. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న గ్రాండ్‌గా విడుదలకాబోతోంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఇప్పుడీ సినిమా యూనిట్.. సీఎం రేవంత్ రెడ్డి షరతును పాటించి ఓ వీడియోను విడుదల చేశారు. అందుకుగానూ సీఎం చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. టీవల సీఎం రేవంత్ రెడ్డి సినిమాల విడుదలకు ముందు టికెట్ల ధరలను పెంచాలని మా వద్దకు వచ్చేవారు తప్పనిసరిగా డ్రగ్స్, సైబర్ క్రైమ్‌వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ వీడియోను చేయాలని షరతు విధించారు. డ్రగ్స్‌పై మెగాస్టార్ చిరంజీవి చేసిన ఓ వీడియో గురించి చెబుతూ.. ప్రతి ఒక్కరూ అలా అవగాహన కల్పించేలా వీడియోలు చేయాలని కోరారు. ఇదే విషయాన్ని 'భారతీయుడు2' మీడియా సమావేశంలో ఓ మీడియా పర్సన్ చిత్రయూనిట్‌ని ప్రశ్నించగా.. హీరో సిద్దార్థ్ కల్పించుకుని.. 'ఇప్పటి వరకు ఏ సీఎం కూడా మీరు ఇది చేస్తే, మేము అది చేస్తామని చెప్పలేదు' అంటూ వ్యంగ్యంగా సమాధాన మిచ్చారు. కానీ మీడియా సమావేశం అయిన కాసేపటికే తన మిస్టేక్‌ను తెలుసుకుని.. సారీ చెబుతూ, సీఎం రేవంత్ రెడ్డి షరతు తప్పకుండా పాటిస్తామని ప్రకటించారు. అనంతరం కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్, సిద్దార్థ్, సముద్రఖని.. డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ.. ఓ వీడియోని విడుదల చేశారు. ఈ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. 'డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నానికి మద్దతుగా కమల్ హాసన్, శంకర్, సిద్దార్థ్, సముద్రఖని కలిసి ఈ అవగాహనా వీడియో రూపొందించడం హర్షించదగ్గ విషయం. ఈ సినిమా బృందానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.



# టూ పీసెస్ డ్రెస్ వేసుకోమన్నాడు

## అలనాటి ఫోటో షూట్ గుర్తు చేసుకున్న మనీషా

'బొంబాయి'తో దక్షిణాది సినీప్రియులకు చేరువయ్యారు నటి మనీషా కొయిరాల. ఆ సినిమా విజయం తర్వాత పలు కోలీవుడ్ చిత్రాల్లో నటించి మెప్పించారు. కెరీర్ ప్రారంభంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని మనీషా తాజాగా గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఫొటోషూట్‌లు చేస్తామని కొందరు అడిగేవారు. ఆ సమయంలో ఓ ఫొటోగ్రాఫర్ నన్ను తెగ ప్రశంసించాడు. నేను సూపర్‌స్టార్ అవుతానంటూ పొగిడాడు. ఆ తర్వాత టూ పీసెస్ డ్రెస్ తీసుకొచ్చి వేసుకోవాలని సూచించాడు. నేను స్విమ్మింగ్ చేసే సమయంలోనే ఇలాంటి డ్రెస్‌లు వేసుకుంటానని.. సినిమాల్లో అవకాశాల కోసం ఇలాంటి డ్రెస్‌లు వేసుకోను అని నిర్మొహమాటంగా చెప్పేశాను. దీంతో ఆయన నన్ను తిట్టి అక్కడినుంచి వెళ్లిపోయాడు. 'కరగడానికి నిరాకరించే మట్టిముద్ద నుంచి ఎవరూ బొమ్మను తయారుచేయలేరు' అని అన్నాడు. నేను ఆ మాటలను ఇప్పటికీ మర్చిపోలేదు. అందరి మనస్తత్వం ఒకేలా ఉండదని అర్థం చేసుకున్నా. పెద్ద సెలబ్రిటీ అయ్యాక అతడే వచ్చి నాకు ఫొటోషూట్ చేశాడు' అని మనీషా గుర్తుచేసుకున్నారు. 1991లో ఇండస్ట్రీకి వచ్చిన మనీషా ఆతర్వాత పలు భాషల్లో వరుస హిట్ చిత్రాల్లో నటించి అలరించారు. 'బొంబాయి'తో తెలుగు ప్రేక్షకులకు అభిమాన నటిగా మారారు. 2012లో ఆమె అండాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు వెల్లడిరచారు. 2014లో దానినుంచి కోలుకున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బారినపడడంతో కొన్నేళ్లపాటు విరామం తీసుకున్న ఆమె ఇటీవల సంజయ్‌లీలా భన్సాలీ తెరకెక్కించిన 'హీరామండి' వెబ్ సిరీస్‌లో మల్లికాజాన్‌గా తన నటనతో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమవుతోంది. త్వరలోనే ఈ వెబ్‌సిరీస్ రెండో భాగం ప్రారంభం కానుంది..

# కల్కి చిత్రం ఓ అద్భుత దృశ్యకావ్యం

## నాగ్ అశ్విన్‌కు మహేశ్ బాబు అభినందనలు

నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' పై ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. విడుదలైన రోజు నుంచి సినీ, రాజకీయ ప్రముఖులు ఈ చిత్రబృందాన్ని అభినందిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి అభిప్రాయాన్ని తెలుపగా.. తాజాగా స్టార్ హీరో మహేశ్ బాబు ఎక్స్ వేదికగా కల్కి టీమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తనదైన శైలిలో మూవీపై రివ్యూ ఇచ్చారు. కల్కి ఓ అద్భుతం.. జస్ట్ వావ్. నాగ్ అశ్విన్ విజన్‌కు హ్యాట్సాఫ్. ప్రతి ఫ్రేమ్ కళాఖండంలా ఉంది. అమితాబ్ బచ్చన్ స్క్రీన్ ప్రజెన్స్‌కు ఎవరూ సరితూగరు. కమల్ హాసన్ ప్రతి పాత్రకు జీవం పోస్తారు. ప్రభాస్ గొప్ప క్యారెక్టర్‌లో చాలా సులభంగా నటించారు. దీపిక ఎప్పటిలాగే అద్భుతంగా కనిపించారు. ఇంతటి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న వైజయంతీ మూవీస్‌కు అభినందనలు అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు దర్శకుడు స్పందిస్తూ.. ధన్యవాదాలు చెప్పారు.




'మీ అభినందనలు అందుకోవడం మా టీమ్‌కు ఆనందంగా ఉంది' అని రిప్లై ఇచ్చారు. నిర్మాణసంస్థ కూడా మహేశ్‌కు థ్యాంక్స్ చెప్పింది.'కల్కి 2898 ఏడీ' విడుదలకు ముందు నుంచే అమెరికాలో ప్రభంజనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. అక్కడి ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పిన నాగ్ అశ్విన్ వారితో కలిసి ఈ సినిమా వీక్షించనున్నారు. అమెరికాలోని బిగ్గేస్ట్ ఐమాక్స్‌లో శనివారం మధ్యాహ్నం ఆయన ఆడియన్స్‌తో కలిసి కల్కి చూడనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ పోస్టర్ విడుదల చేసింది. మరోవైపు కల్కి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో ఈ మూవీ రూ.900 కోట్లకు (గ్రాస్) పైగా వసూలు చేసినట్లు చిత్ర బృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటికీ హౌస్‌ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో త్వరలోనే ఈ చిత్రం రూ.1000 కోట్లు సొంతం చేసుకోవడం ఖాయమని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు. విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రలతో అలరించారు. బౌంటీ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్ 2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.

# కిరణ్ అబ్బవరం మూవీ



## టైటిల్ పోస్టర్ రిలీజ్ నేటికి వాయిదా

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం నుంచి రిలీజ్ అవ్వాల్సిన 'క..క'ఐం టైటిల్ పోస్టర్ వాయిదా పడినట్లు సమాచారం. అయితే,'ఐం'టైటిల్ పోస్టర్ కొన్ని కారణాల వల్ల జూలై 10న విడుదల కానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ చిత్ర ట్రైలర్ ను జులై 13న లేదా 14న ఏదో ఒక తేదీన మేకర్స్ రిలీజ్ చేసే అవకాశం ఉంది.అయితే,రేపు జరగబోయే టైటిల్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ లో ట్రైలర్ రిలీజ్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.అయితే,నేడు టైటిల్ ప్రకటన వాయిదా పడటానికి గల కారణం ఏంటంటే..సినీ ఇండస్ట్రీలో ముహూర్తాలకు,మంచి రోజులను తప్పకుండా పాటిస్తారు.ఇంకొందరు అయితే మంచి రోజు లేనిదే సెట్లో కూడా అడుగు పెట్టరు.ఈ నేపథ్యంలో ఈ రోజు ఆషాడం మంచి ముహూర్తం లేని కారణంగా టైటిల్ ప్రకటనను మేకర్స్ వాయిదా వేసింనట్లు సమాచారం.శ్రీచక్ర ఎంటర్ టైన్ మెంట్స్,కిరణ్ అబ్బవరం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను సుజీత్,సందీప్ ఇద్దరు దర్శకులు తెరకెక్కిస్తున్నారు. పీరియాడికల్ కథతో వస్తున్న ఈ సినిమాకు మేకర్స్ రూ.20 కోట్ల బడ్జెట్ ఖర్చు చేస్తున్నారట.నిజానికి కిరణ్ అబ్బవరం లాంటి హీరోపై రూ.20 కోట్ల బడ్జెట్ అంటే చాలా ఎక్కువ అనే చెప్పాలి.ఒకరకంగా మేకర్స్ రిస్క్ చేస్తున్నట్టే.కానీ,వారు ఎంచుకున్న కథపై నమ్మకంతోనే కిరణ్ పై అంత పెట్టడానికి సిద్దమయ్యారట. ఇప్పటికే సైలెంట్ గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉందట.త్వరలోనే మిగతా పనులన్నీ కంప్లీట్ చేసుకొని అక్టోబర్ లో విడుదల చేయాలని ఫిక్స్ అయ్యారట మేకర్స్.ఇక ఈ న్యూస్ తెలిసి కిరణ్ అబ్బవరం ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.గ్యాప్ ఇచ్చినా పరవాలేదు..పాన్ ఇండియా సినిమాతో వస్తున్నారు కిరణ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.మరి కిరణ్ అబ్బవరం చేస్తున్న మొదటి పాన్ ఇండియా మూవీ ఎలాంటి రిజల్ట్ అందుకోనుందో చూడాలి.కాగా ఈ చిత్రాన్ని కిరణ్ కాబోయే భార్య రహస్య గోరక్ దగ్గరనుండి పర్యవేక్షిస్తున్నారు. కిరణ్ అబ్బవరం కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.ఆయన నుండి చివరగా వచ్చిన సినిమా రూల్స్ రంజన్.జ్యోతికృష్ణ డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది.దాంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్నాడు కిరణ్.ఆ సమయాన్ని తన తరువాతి సినిమాను పక్కాగా ప్లాన్ చేసుకోవడనికి ఉపయోగించుకున్నాడు.మరి రాబోయే ఈ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకోనున్నాడో చూడాలి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com